నమస్తే తెలంగాణ

మహబూబ్‌నగర్

వాతావరణం
గరిష్ఠం 32.7^{0}
కనిష్ఠం 17.6^{0}

మంగళవారం 2, జనవరి 2018 | ntnews.com | ntmbnr.com | పేజీలు : 20



ఉల్లాసంగా.. ఉత్సాహంగా

- కొత్త ఆశలతో.. కొత్త సంవత్సరంలోకి..
- ఉత్సాహంగా సాగిన వేడుకలు
- జనసంద్రమైన 'మయూరీ'
- ఆలయాల్లో ప్రజల కిటకిట
- యువతీ యువకుల కేరింతలు..
- చిన్నారుల ఆట పాటలతో సందడే సందడి

సెంటర్ స్ప్రెడ్ లో..

నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి.. సోమవారం కొత్త ఏడాదిలోకి అడుగిడిగిన శుభ సందర్భంగా ప్రజలు ఆయా ప్రాంతాల్లోని ఆలయాలను సందర్శించుకున్నారు.. తెల్లవారుజాము నుంచే దేవాలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు.. కొత్త ఏడాదిలో అంతా మంచే జరగాలని భగవంతున్ని ప్రార్థించారు.. అనంతరం ఆయా ప్రాంతాల్లో ఉన్న పార్కులు, సందర్శన క్షేత్రాలకు చేరుకొని ఉత్సాహంగా గడిపారు.. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం శివారులో ఉన్న మయూరీ నర్సరీకి ఎన్నడూ లేనంతగా ప్రజలు చేరుకున్నారు.. పిల్లాపాపలతో చేరుకొని ఇంటిల్లిపాదీ సంబురాల్లో మునిగి తేలారు..

– మహబూబ్‌నగర్, సాంస్కృతిక విభాగం





కస్తూర్బా పాఠశాల

కామన్ మెనూ..

- కేజీబీవీ, గురుకులాలు, మోడల్ స్కూళ్లలో ఒకే విధానం
- ప్రతి వారం మాంసాహారం
- మూడు వారాలు చికెన్, రెండు వారాలు మటన్
- పక్కాగా మెనూ అమలుకు సర్కారు ఆదేశాలు
- సోమవారం నుంచి అమలు..
- వందశాతం ఫలితాలపై దృష్టి కేంద్రీకరణ

విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం నూతన సంవత్సర కానుక అందించింది.. గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలో అందించే పౌష్టికాహారం ఇక మీదట కామన్ మెనూ ద్వారా అమలు చేస్తున్నది.. విద్యార్థుల్లో మానసిక, శారీరక, రక్తహీనత సమస్యలను అధిగమించేందుకు సర్కారు చర్యలు తీసుకుంటోంది.. ప్రభుత్వం అందించే ఆహారంలో ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్ ఉండేలా కామన్ మెనూ అమలుకు శ్రీకారం చుట్టింది. ప్రతి వారం మాంసాహారం అందిస్తూ.. పండ్లు, పాలు, టీ, బిస్కెట్లు అందిస్తున్నది. కామన్ మెనూ ద్వారా 21 కేజీబీవీలు, మూడు మోడల్ స్కూళ్లు, ఐదు ఎస్సీ కాలేజీ వసతి గృహాలు, 32 ఎస్సీ హాస్టళ్లు, 4 ఎస్టీ బాలుర వసతి గృహాలు, రెండు ఎస్టీ బాలికల హాస్టళ్లు, 15 బీసీ హాస్టళ్లు, 10 బీసీ బాలికల గురుకులాలు, 12 ఎస్సీ గురుకులాలు, 4 ఎస్టీ గురుకులాలు, 4 మైనార్టీ గురుకులాల విద్యార్థులందరికీ కామన్ మెనూ ప్రకారం పౌష్టికాహారం అందనున్నది. పౌష్టికాహారం అందిస్తూ 100 శాతం ఫలితాలపై ప్రభుత్వం దృష్టి పెట్టనున్నది...

– మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ ప్రతినిధి

జనవాసాల మధ్య సెల్ టవర్లు

- నిబంధనలకు విరుద్ధంగా వెలుస్తున్న టవర్లు
- రేడియేషన్‌తో వ్యాధుల బారిన పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

హన్వాడ : జనావాసాల మధ్య విచ్చలవిడిగా సెల్ టవర్లను ఏర్పాటు చేస్తుండడంతో ప్రజలు రేడియేషన్ బారిన పడుతున్నారు. సెల్‌టవర్ల కారణంగా వృద్ధులు, చిన్నారులు అనారోగ్యానికి గురవుతున్నారు. రోజురోజుకు సెల్ ఫోన్ల వినియోగం పెరగడంతో సెల్ టవర్ల ఏర్పాటు ఎక్కువైంది. సెల్‌టవర్లను నివాస ప్రాంతాల్లో ఏర్పాటు చేయవద్దని ప్రజలు వ్యతిరేకిస్తున్నా సెల్‌టవర్ల యాజమాన్యం నిబంధనలకు తూట్లు పొడిచి తమ ఇష్టానుసారంగా టవర్లను ఏర్పాటు చేస్తున్నారు. మండలంలోని టంకర, చిన్నదర్‌పల్లి, కొత్తపేట, బుద్ధారం, గొండ్యాల, వేపూర్, నాయినోనిపల్లి, హన్వాడ, ఇబ్రహీంబాద్ గ్రామాల్లో సెల్ టవర్లు ఇండ్ల మధ్యే ఉన్నాయి. దీంతో సెల్ టవర్ల నుంచి వెలువడే రేడియేషన్‌తో ఇబ్బందులకు గురవుతున్నారు. గర్భం దాల్చిన మహిళలు రేడియేషన్ ప్రభావంవల్ల తీవ్ర సమస్యను ఎదుర్కోవాల్సి వస్తుందని, ఒక్కో దశలో పిల్లలు కాకుండాపోయ్యే ప్రమాదం ఉంటుందన్నారు. సెల్‌టవర్ల వల్ల పక్షులు కూడా కనుమరుగవుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా సెల్‌టవర్లను ఏర్పాటు చేస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి ఫలితం లేకుండాపోతుందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా సెల్‌టవర్లను ఏర్పాటు చేసిన వారిపై చర్యలు తీసుకొని ప్రజలను రేడియేషన్ బారి నుంచి కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.



కొత్తపేటలో ఇండ్ల మధ్యనున్న సెల్ టవర్



మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్యాలయం

పురపాలిక నూతన కమిషనర్ ఎవరో..?

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ : పాలమూరు పురపాలిక కమిషనర్‌గా విధులు నిర్వహించిన భూక్యదేవ్‌సింగ్‌పై అవినీతి ఆరోపణలు రావడంతో జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ అతడిని సరెండర్ చేసిన విషయం విధితమే. ఆయన స్థానంలో ఇన్‌చార్జి కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టాలని మహబూబ్‌నగర్ ఆర్డీవో లక్ష్మీనారాయణను కలెక్టర్ ఆదేశించడం జరిగింది. అయితే, భూసేకరణ, ఇతర పనులలో బీజీగా ఉండడం వల్ల మున్సిపల్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలను నిర్వహించలేనని ఆర్డీవో కలెక్టర్‌కు విన్నవించారు. మున్సిపల్ కమిషనర్‌గా విధుల్లోకి రావడానికి అధికారులు సముఖంగా లేనట్లు కనిపిస్తుంది.10 విలీన గ్రామాలతోపాటు మొత్తం 41 వార్డులతో పురపాలిక పరిధి విస్తరించి ఉంది. ప్రభుత్వం పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నందువల్ల విధులు నిర్వహించే అధికారులు పూర్తిస్థాయిలో సమయం కేటాయించాల్సి ఉంటుంది. అయితే, అసిస్టెంట్ కమిషనర్‌గా ఉన్న వెంకన్నకు అదనపు బాధ్యతలు అప్పగించాలన్నా అతను కూడా అయిజ నగర పంచాయతీ కేసులో కమిషనర్ కంటే ముందు ముద్దాయిగా ఉన్నారు. గతంలో పనిచేసిన ఎంఈ, ప్రస్తుతం ఉన్న ఎంఈ ఇన్‌చార్జి బాధ్యతలకు దూరంగా ఉంటున్నారు. దీంతో పురపాలిక కమిషనర్‌గా ఎవరు బాధ్యతలు తీసుకుంటారోనని పట్టణంలో సర్వత్రా చర్చనీయాంశమైంది.

రిటైర్డ్ హెచ్‌ఎం మృతి

మహబూబ్‌నగర్ క్లాక్‌టవర్ : జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్ ప్రాంతానికి రిటైర్డ్ హెచ్‌ఎం ఎస్.నర్సింహులు అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన డీఈవో కార్యాలయం, తిమ్మాజిపేటలో పని చేశారు. నర్సింహుల మృతిపై కాలనీవాసులు, రిటైర్డ్ ఉద్యోగులు సంతాపం వ్యక్తం చేశారు.

ఎదిరలో శ్రమదానం



శ్రమదానం చేస్తున్న యువకులు

స్టేషన్ మహబూబ్‌నగర్ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని ఎదిర 4వ రెవెన్యూ వార్డులో అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. కార్యక్రమంలో నాగరాజు, శ్రీనివాసులు, రవికుమార్, శివశంకర్, బాలస్వామి, చింటు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని..
ధ్వంసం చేసినవారిపై చర్యలు తీసుకోవాలి



ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : జిల్లాకేంద్రంలోని బోయపల్లిలోగల డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసినవారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు బ్యాగరి వెంకటస్వామి డిమాండ్ చేశారు. బోయపల్లి గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వేళ్లను ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు విరగొట్టడంపై తెలంగాణ మాలమహానాడు ఆధ్వర్యంలో సోమవారం రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. దీంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహాలను కొందరు దుండగులు కావాలనే ధ్వంసం చేస్తున్నారని, బోయపల్లిలో విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలన్నారు. అంబేద్కర్ విగ్రహాలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం రూరల్ సీఐ పార్థసారధికి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నర్సింహులు, పత్తి వెంకట్రాములు, చంద్రశేఖర్, మల్లేష్, నర్సింహులు, మున్నయ్య, వెంకట్రాములు, హబ్బుల్‌హాక్, షకీల్ ఉన్నారు.

రేగడిగడ్డ తండాలో స్వచ్ఛ భారత్

మహబూబ్‌నగర్ రూరల్ : మండలంలోని వెంకటాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోగల రేగడిగడ్డ తండాలో సోమవారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు, గ్రామ పెద్దలు రోడ్డుకు ఇరువైపులా పేరుకుపోయిన చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఇంటికీ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. మరుగుదొడ్లు నిర్మించుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా జీవించగలుగుతామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మంగమ్మ, వార్డు సభ్యులు వెంకటయ్య, నర్సమ్మ, నరేష్, లక్ష్మణ్, రవి, వెంకటేష్ పాల్గొన్నారు.



మురుగు కాలువను శుభ్రం చేస్తున్న దృశ్యం

టెన్నిస్ క్రికెట్ టోర్నీకి రాష్ట్ర జట్ల పయనం



రాష్ట్ర బాలికల జట్టుతో హన్మంతుగౌడ్

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్ : గుజరాత్ రాష్ట్రంలో మంగళవారం నుంచి ఈనెల 7 వరకు జరగనున్న జాతీయస్థాయి అండర్-17 ఎస్‌జీఎఫ్ క్రికెట్ టోర్నీలో పాల్గొనే రాష్ట్ర బాలబాలికల జట్లు తరలివెళ్లాయి. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జట్టు క్రీడాకారులను ఎస్‌జీఎఫ్ సెక్రటరీ హన్మంతుగౌడ్ అభినందించారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి వేణుగోపాల్, మేనేజర్ జగన్మోహన్‌గౌడ్ ఉన్నారు.

ముస్లిం పర్సనల్ లాపై కేంద్రం వైఖరి సరికాదు



సమావేశంలో మాట్లాడుతున్న షేక్ ఫారుఖ్‌హుస్సేన్

స్టేషన్ మహబూబ్‌నగర్ : ముస్లిం పర్సనల్ లాపై కేంద్ర ప్రభుత్వ వైఖరి సరికాదని ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ఫారుఖ్ హుస్సేన్ అన్నారు. సోమవారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముస్లిం మహిళల క్షేమం కోసం ట్రిపుల్ తలాక్ బిల్లును ప్రవేశపెడుతున్నామని పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇస్లాం షరియత్ చట్టాల ప్రకారం ట్రిపుల్ తలాక్ చెల్లదన్నారు. ట్రిపుల్ తలాక్‌ను ఒకవేళ భర్త ఇచ్చినప్పటికీ దంపతుల వివాహం రద్దు కాదని ఈ విషయాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం స్పష్టంగా పేర్కొందని తెలిపారు. చెల్లని బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడం సమంజసం కాదన్నారు. రాజ్యసభలో బిల్లును రాష్ట్ర ఎంపీలు అడ్డుకోవాలని ఆయన కోరారు. ఈ విషయంలో ముస్లిం పర్సనల్ లా బోర్డు ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటామని తెలిపారు. సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇష్రత్‌అలీ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎండీ.రషీద్, వహీద్‌షా, ఖాజా నిజాముద్దీన్, ఫిరోజ్‌ఖాన్, అబ్దుల్‌ఖాదర్, సిరాజ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

డీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం : డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నూతన సంవత్సరం క్యాలెండర్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ ఆవిష్కరించారు. ప్రతిఏటా ప్రైవేటు విద్యా సంస్థల దోపిడీ పెరిగిపోతుందని, ఆ దోపిడీని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని డీటీఎఫ్ నేతలు కలెక్టర్‌ను కోరారు. విద్యా వ్యవస్థను మెరుగు పర్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగ పర్చుకొని విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించి పాఠశాలలను బలోపేతం చేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వామన్‌కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వెంకటేశ్వర్లు, శేఖర్‌రెడ్డి, మహ్మద్ రఫీ ఉన్నారు.

పేదలకు అన్నదానం

మహబూబ్‌నగర్ సాంస్కృతిక విభాగం : నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని ఆశీర్వాద్ లైఫ్ లైన్ విజన్ వ్యవస్థాపకులు ఆకేపోగు శాంతరాజు ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ ప్రాంతంలో పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు బీదలను ఒక దగ్గరికి చేర్చి వారందరికీ నూతన సంవత్సరం సందర్భంగా అన్నం పొట్లాలను అందజేశారు. కార్యక్రమంలో రెవరెండ్ టీపీ.దేవదాస్, రెవరెండ్ ప్రకాష్, నాగరాజు, నర్సింహులు, మధు, రవి, భాను తదితరులు పాల్గొన్నారు.

భజన మండలి కమిటీ ఏర్పాటు

మహబూబ్‌నగర్ సాంస్కృతిక విభాగం : జిల్లాకేంద్రంలోని తిమ్మసానిపల్లి వీరాంజనేయ స్వామి దేవాలయ భజన మండలి కమిటీ సభ్యులను సోమవారం పిల్లలమర్రి రాజరాజేశ్వరి దేవాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పిట్టల బాలయ్య, గౌరవ అధ్యక్షుడిగా కంపిలి లక్ష్మయ్య, ఉపాధ్యక్షుడిగా దొడలి కొండయ్య, కోశాధికారిగా వర్ద నర్సింహులు, ఉప కోశాధికారిగా వర్ద నర్సింహులు, కోఆప్షన్ సభ్యులుగా దొడలి శంకరయ్య, బూరం చక్రవర్తిని ఎన్నుకున్నారు.

కామన్ మెనూ

- కేజీబీవీ, గురుకులాలు, మోడల్ స్కూళ్లలో ఒకే విధానం
- ప్రతి వారం మాంసాహారం
- మూడు వారాలు చికెన్, రెండు వారాలు మటన్
- పక్కాగా మెనూ అమలుకు సర్కారు ఆదేశాలు
- సోమవారం నుంచి అమలు..
- వందశాతం ఫలితాలపై దృష్టి కేంద్రీకరణ



మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ ప్రతినిధి : విద్యార్థుల పౌష్టికాహారంపై సర్కారు నిక్కచ్చిగా వ్యవహరిస్తున్నది. ప్రధానంగా గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలో నాణ్యమైన ఆహారం అందించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసింది. దీనిలో భాగంగా కొత్త ఏడాది కొత్త మెనూను రూపొందించి, సోమవారం నుంచే అమల్లో పెట్టింది. గతంలో మెనూ అమలు వేర్వేరుగా ఉండేవి. కేజీబీవీల్లో ఒక రకం, మోడల్ స్కూళ్లలో మరో విధంగా, గురుకులాల్లో ఇంకో విధంగా ఆహారం అందించేవారు. కానీ ఇప్పుడన్నీ ఒకే విధమైన మెనూ అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. అంతే కాకుండా ప్రతివారం మాంసాహారం అందించాలని ఆదేశాలిచ్చింది. అన్నింటికీ ఒకే విధమైన మెనూ అమలుకు ఈ ఏడాది ఒకటో తారీఖు నుంచే అమలు చేయాలని ఆదేశాలిచ్చింది. కొత్త సంవత్సరం గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్ల విద్యార్థులకు కానుకగా నిన్నటి (సోమవారం) నుంచి కొత్త మెనూ.. అన్నింటా సింగిల్ మెనూ విధానం అమల్లోకి వచ్చింది.

ఈ విద్యాసంస్థల్లో చదువుతున్న పేద విద్యార్థుల్లో శారీరక, మానసిక ఎదుగుదల, రక్తహీనత సమస్యలను అధిగమించేందుకు ప్రభుత్వం కొత్త మెనూను రూపొందించి, పౌష్టికాహారాన్ని అందిస్తున్నది. విద్యార్థులకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించేందుకు ప్రతిరోజూ ప్రొటీన్లతో కూడిన భోజనాన్ని అందించనున్నారు. ప్రతిరోజూ భోజనంలో ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్ అందించే విధంగా మాంసాహారం, కూరగాయలు, ఆకు కూరలు, పండ్లు, పాలు, టీ, బిస్కెట్ల వంటి స్నాక్స్ ఉండేలా కొత్త మెనునూ అమల్లోకి తీసుకువచ్చింది. ఈ విద్యాసంస్థల్లో విద్యార్థులు తరచూ అనారోగ్య సమస్యలకు గురికావడం పౌష్టికాహార లోపమేనని ఇటీవల గుర్తించిన ప్రభుత్వం... విద్యార్థులకు బలమైన ఆహారాన్ని అందించే విధంగా నిర్ణయం తీసుకున్నది. కొత్త ఏడాదిలో దీన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు.

2018 జనవరి 1 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త మెనూ

	ఉదయం	మధ్యాహ్నం	రాత్రి
సోమవారం	4 ఇడ్లీలు, చెట్నీలు, సాంబర్	గుడ్లు, పెరుగు	చెట్నీ, సాంబర్, మజ్జిగ, పండ్లు
మంగళవారం	గోదుమ రవ్వ ఉప్మ	గుడ్లు, బీట్‌రూట్, క్యారేట్	కూర, సాంబర్, చెట్నీ, పండ్లు
బుధవారం	పూరి, పెసరపప్పు, కూర	సాధారణ భోజనం	చికెన్ కర్రీ, ఆలుకుర్మ, మజ్జిగ
గురువారం	4 ఇడ్లీలు చెట్నీ, సాంబర్	గుడ్డు, పెరుగు, సాధారణ భోజనం	భోజనం, పండు
శుక్రవారం	గోదుమ రవ్వ ఉప్మ	భోజనం, గుడ్డు, పెరుగు	సాధారణ భోజనం, పండు
శనివారం	అటుకుల ఉప్మ	సాధారణ భోజనం	సాధారణ భోజనం
ఆదివారం	2 చపాతీలు, ఆలు కుర్మ	కోడికూర లేదా మాసం, ఆయిల్ రైస్, కుర్మ, రసం, పెరుగు	భోజనం, చెట్నీ, సాంబర్, పండు

ప్రతీ శనివారం ఏదో రకమైన స్వీట్ ఇవ్వాలి.

అమల్లోకి సింగిల్ మెనూ

జనవరి 1 నుంచి గురుకులాలు, మోడల్ స్కూల్‌లో అన్ని హాస్టల్‌లో ఒకే మెనూ అమలు చేయడం మొదలైంది. అందులో భాగంగా జిల్లాలోని 21 కేజీబీవీలు ఉండగా 4233 మంది విద్యార్థులున్నారు. 3 మోడల్ స్కూల్స్‌లో 1341 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. అదే విధంగా ఎస్సీ కాలేజీ వసతి గృహాలు 5 ఉండగా, 1540 మంది విద్యార్థులు, ఎస్సీ హాస్టల్స్ 32 ఉండగా... వాటిలో 4060 మంది విద్యార్థులున్నారు. ఎస్టీ బాలుర వసతి గృహాలు 4 ఉండగా, 1009 మంది విద్యార్థులు, ఎస్టీ బాలికల హాస్టళ్లు 2 ఉండగా, 445 మంది విద్యార్థులున్నారు. 15 బీసీ వసతి గృహాలుండగా వాటిలో 2700 మంది విద్యార్థులు, బీసీ బాలికల వసతి గురుకులాలు 10 ఉండగా 1490 మంది విద్యార్థులున్నారు. ఇక ఎస్సీ గురుకులాలు 12 ఉండగా 3155 మంది విద్యార్థులు, 4 ఎస్టీ గురుకులాల్లో 1040 మంది విద్యార్థులు, 4 మైనార్టీ గురుకులాల్లో 848 మంది విద్యార్థులున్నారు. వారందరికీ ఒకే మెనూ సోమవారం నుంచి అమలైంది. ప్రతిరోజు ఉదయం బూస్ట్‌తో పాటు రాగి జావ అందజేయాల్సి ఉంటుంది. సాయంత్రం స్నాక్స్ కింద శనగలు, టీ అందించాల్సి ఉంటుంది. ప్రతిరోజు విద్యార్థికి 150మిల్లీ లీటర్ల పాలు, 500 గ్రాముల రైస్ ఇవ్వాల్సి ఉంటుంది. ఆదివారం మినహా, మిగిలిన రోజుల్లో ఒక్కొక్క విద్యార్థికి 2 గ్రాముల నెయ్యి, ప్రతి శనివారం స్వీట్స్ తప్పనిసరిగా ఇవ్వాల్సి ఉంటుంది. కొత్త మెనూ ప్రకారం ఒక్కొక్క విద్యార్థికి రోజుకు రూ.33.33లు ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది. ఆహార పదార్థాల తయారీలో ఫుడ్ సెఫ్టీ అండ్ స్లానెర్స్‌ను అథారటీ ఆఫ్ ఇండియా ప్రమాణాలను పాటించాలని విజయ బ్రాండ్ నుంచి శనగ నూనె, రిఫైండ్ సన్‌ప్లవ ర్ నూనెతో మాత్రమే వంటలు వండాలని నిర్దేశించింది. 2018 జనవరి 1 నుంచి ఈ మెనూ అమల్లోకి వచ్చింది.

ప్రతి వారం మాంసాహారం

నూతనంగా చికెన్ కర్రీ, మటన్ కర్రీ విద్యార్థినులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం కొత్త మెనూను ప్రవేశపెట్టింది. నెలలో 1, 3, 5 ఆదివారాలలో చికెన్ కర్రీ, 2, 4 వారాలలో మటన్ కర్రీ, ఆయిల్‌రైస్ ఇవ్వాల్సిందే. అందులో చికెన్ 100 గ్రాములు, 40 గ్రాముల మటన్ అందించాలి. జిల్లాలో మెరుగైన విద్యావిధానం, మౌలిక సదుపాయాలు, పౌష్టికాహారం అందించే విధంగా కొత్త మెనూ మొదలైంది. నూతన సంవత్సరంలో గురుకులాలు, మోడల్ స్కూల్స్, కేజీబీవీలలో కామన్ మెనూను అమలు చేస్తున్నారు. దీంతో నూతన కామన్ మెనూ విధానంతో పౌష్టికాహారం అందించడంతో పాటు వందశాతం ఫలితాలు సాధించనున్నారు.

సీఎం కేసీఆర్ భగీరథ యత్నమే..నిరంతర విద్యుత్

- 24గంటల విద్యుత్ సరఫరాతో రైతుల్లో ఆనందం
- సీఎం కేసీఆర్, మంత్రి, ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాభిషేకం


దేవరకద్ర, నమస్తే తెలంగాణ/నవాబ్‌పేట/భూత్పూర్ : ముఖ్యమంత్రి కేసీఆర్ భగీరథ ప్రయత్నమే నిరంతర విద్యుత్ సరఫరా అని పలువురు ప్రజాప్రతినిధులు, రైతులు, టీఆర్ఎస్ శ్రేణులు పేర్కొన్నారు. వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరాను ప్రారంభించడంపై హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి, ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. దేవరకద్ర మండలకేంద్రంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జెట్టి నరసింహారెడ్డి, ఆలయ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, కోఅప్షన్ సభ్యుడు సయ్యద్ ఫారుఖ్, నాయకులు కొండా శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతయ్య, ఆంజనేయులు, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా నవాబ్‌పేటలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణలో ప్రజాప్రతినిధులు, రైతులు, నాయకులు కలిసి పెద్దఎత్తున ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి లక్ష్మారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ముందుగా కామారం గ్రామానికి చెందిన రైతులు ద్విచక్ర వాహన ర్యాలీతో నవాబ్‌పేటకు చేరుకున్నారు. అనంతరం ఎంపీపీ శీనయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో కరెంటు కోతల వల్ల ఎంతోమంది రైతులు మరమ్మతుల కోసం వెళ్లి విద్యుద్ఘాతానికి గురై చనిపోయిన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన అనతికాలంలోనే వ్యవసాయాఇనకి నిరంతర విద్యుత్ ప్రారంభమైందని చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మాడెమోని నర్సింహులు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ ఉమాపతిరెడ్డి, స్థానిక సర్పంచ్ వీరప్ప, కామారం సర్పంచ్ నర్సింహులు, నాయకులు గోపాల్ గౌడ్, మెండె అంజయ్య, శేఖర్‌రెడ్డి, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా భూత్పూర్‌లో మండల టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రాచూరి చంద్రమౌళి, మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, ఎంపీటీసీ రమేష్‌చందర్, మండల టీఆర్ఎస్ పార్టీ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, గోప్లాపూర్ సత్యనారాయణ, చెన్నమ్మ, అశోక్‌గౌడ్, తిరుపతయ్యగౌడ్, రాకేష్, రాములు, యాదయ్య పాల్గొన్నారు.



నవాబ్ పేట : సీఎం కేసీఆర్, మంత్రి లక్ష్మారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న దృశ్యం



దేవరకద్రలో..



భూత్పూర్‌లో..

40 ఏళ్ల కల సాకారమైందని..



మూసాపేట : మండలంలోని తిమ్మాపూర్‌కు వెళ్లే అసంపూర్తి బీటీరోడ్డు నిర్మాణానికి రూ.1.50కోట్లు మంజూరు కావడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇంద్రయ్యసాగర్, ప్రధాన కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎండీ.సత్తార్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు శివరాములు, పెద్ద బాలన్న, మాజీ సర్పంచ్ అంజనేయులు, బాలకిష్టయ్య చంద్రశేఖర్, ఎండీ పాషా, మహమూద్, నాగరాజు, రాజు, శుభాష్ ఉన్నారు.

'హ్యాపీ' న్యూ ఇయర్

నియోజకవర్గ ప్రజలు ఆనందోత్సవాల మధ్య కేక్‌లను కట్ చేశారు. ఈ ఏడాది తమకు అన్ని విధాలుగా కలిసి రావాలని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నాపెద్ద అనే తేడాలేకుండా గ్రీటింగ్‌లు, మెస్సెజీలు, నేరుగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

మక్తల్ టౌన్ : నియోజకవర్గ వ్యాప్తంగా కొత్త సంవత్సర వేడుకలను ప్రజలు ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. సోమవారం తెల్లవారుజాము నుంచే పట్టణంలోని ఇళ్ల ముందు మహిళలు రంగవల్లులతో సుందరంగా హ్యాపీ న్యూ ఇయర్ అంటూ తీర్చిదిద్దారు. ప్రధాన ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి ఏడాదంతా శుభాలు కలగాలంటూ మనసారా కోరుకున్నారు. అనంతరం తమకు నచ్చిన వారికి ఒకరికిఒకరుగ్రీటింగ్స్ ఇచ్చిపుచ్చుకున్నారు.

మార్కెట్ యార్డ్ ఆవరణలో..

మక్తల్ పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో న్యూ ఇయర్ సంబురాలు జరుపుకున్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పి. నర్సింహగౌడ్, మక్తల్ టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, అనుగొండ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి కేక్ కట్ చేసి అభిమానులకు తినిపించారు. కొత్త ఏడాది ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. నూతన సంవత్సరంలో మంచి జరగాలని, పంటలు సమృద్ధిగా పండి పల్లెలన్నీ కళకళలాడాలని కోరుకున్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్, జుట్ల చిన్న హన్మంతు, అమర్, టౌన్ ప్రెసిడెంట్ రహింపటేల్, నర్సింహారెడ్డిలు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీపీ నివాసంలో..

మక్తల్ ఇన్ చార్జి ఎంపీపీ సునీతా గోపాల్ రెడ్డి నివాసంలో న్యూ ఇయర్ వేడుకలను నిర్వహించారు. అభిమానుల సమక్షంలో సరిగ్గా అర్ధరాత్రి 12 గంటలకు కేక్ కట్ చేసి తినిపించారు. కార్యక్రమంలో టీఆరెస్ నాయకులు గవినోళ్ల గోపాల్ రెడ్డి, శివారెడ్డి, మనోహర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

దయానంద విద్యామందిర్‌లో..

మక్తల్ పట్టణంలోని దయానంద విద్యామందిర్‌లో న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులు తెచ్చుకోవాలని కోరారు. పాఠశాల క్యాలెండర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వాకిటి శ్రీహరి, డీసీఎంఎస్ చైర్మన్ నిజాంపాషా, బీజేపీ రాష్ట్ర నాయకులు బి.కొండయ్య, పీసీసీ సభ్యులు కె.శ్రీనివాస్ గుప్తా, హెచ్ఎం కర్నెస్వామి, డాక్టర్ శ్రీరామ్, కతలయ్య, విద్యార్థి, విద్యార్థినులు పాల్గొన్నారు. పట్టణంలోని సాయి జ్యోతి పాఠశాలతో పాటు అక్షర, రేడియంట్, శ్రీగీతం, కాకతీయ పాఠశాలల్లో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు.



కేక్ కట్ చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్



అంబరాన్నంటిన సంబురాలు

ఊట్కూర్ : మండల ప్రజలు న్యూఇయర్ సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో విద్యార్థులు, యువకులు, ఉద్యోగస్తులు విందులు, వినోదాలతో పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సెల్‌ఫోన్ ఎస్ఎంఎస్‌ల ద్వారా ఒకరికొకరు న్యూయర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. 2018 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్లు, డైరీలను ఆప్త మిత్రులు, అభిమానులకు అందజేశారు. ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈఏడాది జనవరి 1న పాఠశాలలు, కార్యాలయాలకు సెలవు దినంగా ప్రకటించడంతో ఉద్యోగులు, విద్యార్థులు కుటుంబ సభ్యులతో కలిసి న్యూ ఇయర్ సంబురాల్లో మునిగి తేలారు. స్థానిక ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల, పులిమామిడి కేజీబీవీలో విద్యార్థులు న్యూ ఇయర్ కేక్ కోసి పంచిపెట్టారు. ఆట పాటలతో విద్యార్థులు అలరించారు. ఆయా పాఠశాలల్లో ప్రిన్స్‌పాల్ జానకి, లక్ష్మి పాల్గొన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు కట్టు దిట్టం చేశారు. మక్తల్ సీఐ వెంకట్, ఎస్ఐ నర్సయ్యలు గ్రామాల్లో పర్యటించారు.

నేడు ఆలయంలో పూజలు

మక్తల్ టౌన్ : మక్తల్ పట్టణంలోని స్థానిక నల్లజానమ్మ ఆలయంలో శ్రీశ్రీశ్రీమాటమారయ్య మహాస్వామి వారి 150వ జయంతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రాయిచూరు జిల్లాలోని నీలగిరి సాలిమఠ పీఠాధిపతి సూగురయ్య స్వామి వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఉదయం అమ్మవారికి మహాపూజాభిషేకం, పుష్పార్చన, మహా మంగళహారతి, స్వామివారికి వందన పూజ, అన్నదానం ఉంటుందన్నారు.

భూమిపూజ

మక్తల్ రూరల్ : మండలంలోని పంచలింగాలలో డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు సోమవారం భూమిపూజ చేశారు. సర్పంచ్ బుడ్డమ్మ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.అంబేద్కర్ జయంతి నాటికి విగ్రహావిష్కరణ చేస్తామని కమిటీ సభ్యులు తెలిపా రు. కార్యక్రమంలోబండారి నర్సప్ప, జుట్ల శ్రీనివాసులు, అర్జున్ రాజు,గుర్నాథ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, హన్మంతులు పాల్గొన్నారు.

నేడు గ్రామసభ

మక్తల్ టౌన్ : మక్తల్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో మంగళవారం ఉదయం 11 గంటలకు సర్పంచ్ భాగ్య చంద్రకాంత్ గౌడ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహిస్తున్నట్లు ఈవో శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానికులు పెద్దఎత్తున హాజరై గ్రామసభను జయప్రదం చేయాలని కోరారు.

హక్కుల సాధనకు ఉద్యమించాలి



మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయకార్యదర్శి కిరణ్

ఊట్కూర్ : హక్కులను సాధించుకునేందుకు కార్మికులు సంఘటితంగా ఉద్యమించాలని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయకార్యదర్శి కిరణ్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో ఐఎఫ్‌టీయూ మండల అధ్యక్షుడు చెన్నప్ప అధ్యక్షతన నిర్వహించిన భవన నిర్మాణ కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్యవక్తగా హాజరై మాట్లాడారు. కార్మికులకు వర్తించే సంక్షేమ పథకాలను అమలుపరచడంలో లేబర్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కార్మికులను చెప్పులు అరిగేలా కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల పట్ల అధికారుల నిర్లక్ష్య వైఖరి విడనాడాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిశీలించాలన్నారు. అనంతరం భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కమిటీని ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు

నర్వ : ముఖ్యమంత్రి కేసీఆర్ జనవరి ఒకటి నుంచి వ్యవసాయరంగానికి 24 గంటల పాటు నిరంతరం ఉచిత విద్యుత్ ఇవ్వడం చారిత్రాత్మకమని సర్పంచ్ స్వాతి లక్ష్మీకాంత్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో నాయకులు ఆంజనేయరెడ్డి, గొవింద్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, అయ్యన్న, చిన్న వెంకటన్న, హన్మంతు, బోజ్జిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విధిగా పశువులకు .. టీకాలు వేయించాలి

నర్వ : మండలంలోని పాతర్‌చేడ్, ఉందెకోడ్ గ్రామాల పశుపోషకులు, రైతులు తమ తమ పశువులకు విధిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించాలని పశువైద్యాధికారి అశోక్ తెలిపారు. సోమవారం మండలంలోని ఉందెకోడ్, పాతర్‌చేడ్ గ్రామాల్లో పశువులకు నర్వ పశువైద్యా శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేశారు.

శబరిమలకు తరలిన అయ్యప్పలు



అయ్యప్పలకు ఇరుముడులు కడుతున్న గురుస్వాములు

ఊట్కూర్ : అయ్యప్ప మాల ధరించి 41 రోజుల పాటు నియమ నిష్టలతో దీక్ష చేపట్టిన స్వాములు సోమవారం శబరిమల అయ్యప్ప కొండకు బయలుదేరారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని శివాలయంలో రుద్రాభిషేకం, బిల్వార్చన, మహా మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గురుస్వాములు రఘువీర్, శంకర్, శ్రీనివాస్ ఆధ్వర్యంలో తేనె, నెయ్యి, పసుపు, కుంకుమ, చందనంతో స్వాములు తలపై ఇరుముడులు ధరించి శరుణుఘోష జపించారు. అనంతరం ప్రత్యేక వాహనాల్లో పలువురు అయ్యప్పలు శబరిమలకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో గురుస్వాములు ముద్దం రాము, అనీల్, రాఘవేంద్రనాయుడు పాల్గొన్నారు.

ఘనంగా ఉర్సు ఉత్సవాలు

మక్తల్ రూరల్ : మండలంలోని భూత్పూరు, పస్పుల గ్రామాల్లో సోమవారం ఉర్సు ఉత్సవాలను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని దర్గాల వద్దకు భక్తులు మేళతాళాలతో ఊరేగింపుగా చేరుకొని ఫాతేహాలను సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఉత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన స్థానికులు సైతం స్వగ్రామాలకు చేరుకోవడంతో గ్రామాల్లో సందడి నెలకొంది. కార్యక్రమంలో సర్పంచులు చిన్న బాలమ్మ, మేకలి లింగప్ప, ఎంపీటీసీలు కుర్మయ్యగౌడ్, రాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జోరుగా కంది కొనుగోళ్లు

నర్వ : నర్వ సింగిల్ విండో ఆధ్వర్యంలో గత వారం రోజులుగా కంది కొనుగోళ్లు జోరుగా కొనసాగుతున్నాయి. మండలంలోని నర్వ, లంకాల, యాంకి, జక్కన్నపల్లి, రాంపూర్, కుమార్‌లింగంపల్లి గ్రామాలతో పాటు తదితర గ్రామాల్లో కంది క్రయవిక్రయాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా విండో అధ్యక్షుడు చుక్క లింగారెడ్డి మాట్లాడుతూ మండలంలోని రైతుల నుంచి ఇప్పటికే 10 వేల క్వింటాళ్ల కందిని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. నాబర్డుకు 5 వేల క్వింటాళ్లను ఇప్పటికే సరాఫరా చేశామని మిగిలి 5 వేల క్వింటాళ్లు ట్రాన్స్‌ఫోర్టు కారణంగా ఇక్కడే మిగిలి పోయాయని ఒకటి, రెండు రోజుల్లో కొనుగోలు చేసిన కందిని తరలించనున్నట్లు తెలిపారు.గడువులోపు డబ్బులు చెల్లించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఆరుగురి పట్టివేత

మక్తల్ టౌన్ : మక్తల్ పట్టణంలో న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఆరుగురు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. పట్టణంలో ఆరు చోట్ల డ్రంకెన్ డ్రైవ్ పాయింట్లు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించామని, ఆరుగురు పరీక్షల్లో పట్టుబడ్డారన్నారు. సోమవారం సెలవుదినం కావడంతో మంగళవారం వారిని నారాయణపేట కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు ఎట్టిపరిస్థితుల్లో నడపరాదని, అలాంటి వారిపై చట్టరీత్యా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జడ్చర్ల

రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్



కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ లక్ష్మీశంకర్ నాయక్

జడ్చర్ల రూరల్ : పేదల, రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్ అని, కొత్త సంవత్సరం కానుకగా రైతులకు 24గంటల నాణ్యమైన విద్యుత్‌ను ప్రకటించడం హర్షణీయమని ఎంపీపీ లక్ష్మీశంకర్‌నాయక్ అన్నారు. సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి ఇంట్లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమక్షంలో ఆమె కేక్‌కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలకు నూతన సంవత్సర శుభకాంక్షలు తెలిపారు. దేశంలో ఏ ప్రభుత్వం చేపట్టని సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజక వర్గాన్ని మంత్రి లక్ష్మారెడ్డి ఎంతో అభివృద్ధి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడ్గల్ యాదయ్య, మార్కెట్ కమిటీ డైరక్టర్ గోవర్ధన్ రెడ్డి, వైస్‌ఎంపీపీ రాములు, నాయకులు పిట్టల మురళి, శ్రీకాంత్, ఇంతియాజ్, తోటరెడ్డి, యాదగిరి, మసీయోద్దీన్, రమేష్, శంకర్ నాయక్, మల్లెబోయిన్‌పల్లి గిరియాదవ్, బాలుముదిరాజ్,శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొన్నారు.

స్వచ్ఛసర్వేక్షన్‌కు కృషిచేయాలి



బాదేపల్లిలో స్వచ్ఛసర్వేక్షణ్‌ ముగ్గులు వేస్తున్న కమిషనర్

జడ్చర్ల రూరల్ : బాదేపల్లి నగర పంచాయతీని స్వచ్ఛసర్వేక్షన్‌గా చేసేందుకు కృషి చేయాలని నగర పంచాయతీ కమిషనర్ సునీత అన్నారు. సోమవారం పట్టణంలోని పలు కాలనీలలో పర్యటించి స్వచ్ఛ సర్వేక్షన్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటికి మరుగుదొడ్డి, ఇంకుడుగుంత విధిగా నిర్మించుకోవాలని అన్నారు. బాదేపల్లి పట్టణాన్ని కాలుష్య రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు అందరు సహకరించాలని కోరారు. పలు కాలనీలలో నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ ఇండ్లముందు వేస్తున్న ముగ్గులలో స్వచ్ఛసర్వేక్షన్‌గా రంగులతో అందంగా అలంకరించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ సిబ్బంది, పాతబజార్ కాలనీవాసులు పాల్గొన్నారు.

కుట్టుశిక్షణా కేంద్రం ప్రారంభం

నవాబ్‌పేట : మండల కేంద్రంలో నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఓ ప్రైవేటు భవనంలో ఏర్పాటు చేసిన ఈ శిక్షణా కేంద్రాన్ని ఎంపీపీ శీనయ్య ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను మహిళలు సద్వినియోగం చేసుకొని లబ్ధిపొందాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాడెమోని నర్సిములు, స్థానిక సర్పంచ్ వీరప్ప, ఎంపీటీసీ మెండె మల్లీశ్వరి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ అన్నవరం ఉమాపతిరెడ్డి, నాయకులు ప్రతాప్, దేవరకొండ శివకుమార్, రాంమనోహర్‌రాజు, గోపాల్‌గౌడ్, శ్రీరాములు, మెండె అంజయ్య, శిక్షకురాలు కోట్ల అరుణమ్మ, వార్డు సభ్యురాలు ఆమని, మహిళలు పాల్గొన్నారు.



కుట్టు శిక్షణను ప్రారంభిస్తున్న ఎంపీపీ

అంబరాన్నంటిన..
సంబురాలు



కేకాకర్జాలతండాలో కేక్‌కట్ చేస్తున్న గిరిజనులు

జడ్చర్ల రూరల్/నవాబ్‌పేట/మిడ్జిల్ : నియోజకవర్గ వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా చిన్నపెద్ద అనే తేడా లేకుండా ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కొత్త ఆశయాలు.. ఆలోచనలు.. లక్ష్యాలు.. సకల సంపదలు. ఆయురారోగ్యాలు కలగాలని 2018 కొత్త ఏడాదికిస్వాగతం పలుకుతూ జడ్చర్ల నియోజకవర్గంలో ఉల్లాసంగా, ఉత్సాహంగా వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్‌లు కట్ చేసి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పట్టణంలో అర్ధరాత్రి యువకులు, మహిళలు, చిన్నారులు రోడ్లపైకి వచ్చి నృత్యాలు చేశారు. కొత్త ఏడాది మొదటి రోజు సందర్భంగా జడ్చర్ల లోని అన్ని ఆలయాలు కిటకిటలాడాయి. జడ్చర్ల వెంకటేశ్వరస్వామి ఆలయం, గొల్లపల్లి లలితాంబికా ఆలయం, సాయినగర్‌లోని సాయిబాబ, లక్ష్మీనర్సింహ్మస్వామి, మహాలక్ష్మి, శివాలయం, ఆంజనేయ స్వామి ఆలయాలు, పాతబజార్ భాగ్యేశ్వరాలయం, గంగాపురం లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయాలలో భక్తులు ప్రత్యేకపూజలు చేశారు.కొత్త సంవత్సరం అందరు సంతోషంగా ఉండాలని వేడుకున్నారు. నవాబ్‌పేట మండలంలోని వివిధ గ్రామాల్లో గురుకుంట సాయిబాబ దేవాలయం, ఫతేపూర్ మైసమ్మ దేవాలయం, మరికల్ చింతల దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పట్టణంలోని ఎంబీ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాత్రి 12గంటలకు చర్చిలో కొత్త సంత్సరానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చర్చిలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలతో పాటు శాంతి సందేశం ఇచ్చారు.

రాజాపూర్‌లో..

మండల ప్రజలు నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.మండల కేంద్రంతో పాటు మండలంలోని రంగారెడ్డిగూడ, ఈద్గాన్‌పల్లి ,మల్లెపల్లి, కుచ్చర్‌కల్,తిర్మలాపూర్ తదితర గ్రామల యువకులు ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఉత్సహంగా జరుపుకున్నారు. స్నేహితులకు , బంధూవులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి స్వీట్స్ పంచారు. కొత్త సంవత్సరం ఆరోగ్యం, ఆర్థికంగా బాగుండాలని ఆలయాల్లో ప్రత్యేకపూజలు చేశారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

జడ్చర్ల రూరల్ : జడ్చర్ల కావేరమ్మపేటలోని ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ వార్షికోత్సవం సందర్భంగా అయ్యప్ప పడిపూజ కార్యక్రమం నరేంద్ర శర్మ గురుస్వామి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. గణపతి, కుమారస్వామి, అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప స్వామికి పన్నెండు రకాల పండ్లతో, నాలుగు రకాల పదర్థాలతో పాటు పుట్టతేనె, గట్టిపెరుగు, ఆవుపాలతో పంచామృతం చేసి స్వామివారికి అభిషేకం నిర్వహించారు. సోపానాలుగా విరాజిల్లుతున్న పదునెట్టాంబడికి దాదాపు 15రకాల పండ్లు, కొబ్బరికాయలు, పూలతో అలంకరించి స్వామికి అష్టోత్తరం,అంగపూజ నిర్వహించారు.అనంతరం తీర్థప్రసాదాలు, అన్నదానం చేశారు. కార్యక్రమ ంలో గురుస్వాములు, కన్నెస్వాములు, కత్తి స్వాములులతో పాటు ధర్మశాస్త అ య్యప్ప స్వామి దేవాలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



మహాపడి పూజ నిర్వహిస్తున్న దృశ్యం

నవాబ్‌పేటలో..

మండలకేంద్రంలోని పెద్ద శివాలయం ఆవరణలో మండల అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అయ్యప్ప స్వామి సామూహిక మహాపడిపూజ కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. అంతకుముందు అయ్యప్ప భక్తులు, ప్రజలు మండల కే ంద్రంలోని పుర వీధుల గుండా కలశం, పల్లకీ సేవ ఊరేగింపు చేపట్టారు. శివాల యం ఆవరణలో చేపట్టిన మహాపడి పూ జతో మండలకేంద్రం అయ్యప్ప శరణుగోషతో మార్మోగింది. వెంకటేష్ గురుస్వామి పర్యవేక్షణలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం నిర్వహించిన పడి వేలం పాటను గురుస్వామి, టీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మెండె లక్ష్మయ్య రూ.51వేలకు వేలం దక్కించుకున్నారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ శీనయ్య, జడ్పీటీసీ ఇందిరాదేవి, సర్పంచ్ వీరప్ప, ఎంపీటీసీ మెండె మల్లీశ్వరి, మాజీ ఎంపీపీ మాడెమోని నర్సిములు, మాజీ జడ్పీటీసీ రంగారావు, గురుస్వాములు వెంకటేష్, జంగయ్య, క్రిష్ణాజీ, మెండె లక్ష్మయ్య, సుప్ప రవికుమార్,సత్యం, బ్రహ్మం, నారాయణ, పురుషోత్తం, సుదర్శన్, అజయ్, స్థానికులు బర్మని శివకుమార్, దుబాయ్ నర్సిములు, మెండె అంజయ్యలు పాల్గొన్నారు.



కావేరమ్మపేటలో ..

కన్నుల పండువగా స్వామివారి కల్యాణం

రాజాపూర్ : బాలానగర్ మండలంలోని పెద్ద రేవల్లి గ్రామంలో తిరుమలనాథ స్వామి కల్యాణ మహోత్సవాన్ని సోమవారం వేదపండితులు కన్నుల పండువగా నిర్వాహించారు. ఆలయ చైర్మన్ సాదు వెంకట్‌రెడ్డి స్వామి వారికి పట్టుబట్టలు , ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. స్వామి వారి కల్యాణంలో మండల ప్రజలు పాల్గొని స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ మంగళవారం స్వామి వారి రథోత్సవం, బుధవారం శకతోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మాధవి, రఘుమారెడ్డి , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణం

మిడ్జిల్ : మండలంలోని వెలుగొమ్ముల గ్రామంలో లక్ష్మీచెన్నకేశవ బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం ఆలయంలో చెన్నకేశవ్‌స్వామివారి కల్యాణోత్సవాన్ని కమిటీ చెర్మన్ నాగేశ్వర్‌గౌడ్ దంపతులు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు బాల్‌రెడ్డి, చెన్నయ్య, వెంకటయ్య,వెంకటేష్‌గౌడ్, మాజీ చైర్మన్ శ్రీధర్‌రావు, సాయన్న , గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బీసీ సేన రాష్ట్ర అధికార ప్రతినిధి నియామకం అవాస్తవం

జడ్చర్ల రూరల్ : ఇటీవల బీసీసేన రాష్ట్ర అధికార ప్రతినిధిగా జక్క చంద్రమోహన్ నియమితులైనట్లు వస్తున్న వార్తలు అవాస్తవమని బీసీ సేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గోరంట్ల కృష్ణ యాదవ్ అన్నారు. సోమవారం నిర్వహించిన బీసీసేన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణన్న శబరిమలలో ఉన్న ఆయనతో ఫోన్లో మాట్లాడగా తన ప్రమేయమే లేకుండా ఎలా నిర్ణయిస్తారని ప్రశ్నించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలోనాయకులు నాగరాజు,యాదయ్య,రాఘవేందర్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మిడ్జిల్ : తెలంగాణ విశ్వ బ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల అధక్ష్యుడు మాధవాచారి మండల కేంద్రంలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం నాయకులు మండల ఉపాధ్యక్షుడు భాస్కరాచారి, రాజుచారి, ఉదయ్‌చారి, ఆచారి, గోవింద్‌చారి, అశోక్‌చారి, ప్రభుచారి, జగత్‌రూపాచారి, దశరథచారి పాల్గొన్నారు.

వేధింపులు ఆపాలి

జడ్చర్ల రూరల్ : జిల్లాలో ఉపాధ్యాయ వృత్తిలో పనిచేస్తున్న మాదిగ ఉద్యోగులపై జిల్లా విద్యాధికారి సోమిరెడ్డి కావాలని వేధింపులకు గురిచేస్తున్నాడని ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ఇన్‌చార్జి జంగయ్య పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ఎమ్మార్పీ భవనం ఎదుట ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. నిబద్ధతతో పనిచేస్తున్న టీచర్లను, ఎంఈవోలను కావాలనే వేదిస్తున్నారని ఆరోపించారు. ఇటీవల నవాబ్‌పేట మండలంలో అంకిత భావంతో విధులు నిర్వహిస్తున్న అనంతప్పను ఎలాంటి విచారణ జరపకుండానే సస్పెండ్ చేశారన్నారు. విచారణ లేకుండా అకారణంగా సస్పెండ్ చేసిన ఎంఈవోపై సస్పెన్షన్ ఎత్తివేయాలన్నారు. లేని పక్షంలో ఉద్యమ కార్యచరణ చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఫకీర్ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జహంగీర్ పాష, ఎమ్మార్పీఎస్ నాయకుడు భీరాంజ్ మాదిగ, నాయకులు యాదయ్య, నరేష్, ప్రశాంత్ గౌడ్, యాదయ్య, శరత్, శివలు పాల్గొన్నారు.

కొత్త ఏడాదికి.. ఘన స్వాగతం

- కిటకిటలాడిన ఆలయాలు
- ప్రత్యేక పూజలు చేసిన ప్రజలు



దేవరకద్ర: లక్ష్మీపల్లి కనకదుర్గ ఆలయంలో భక్తులు

దేవరకద్ర, నమస్తేతెలంగాణ: కొత్త ఆశయాలు.. ఆలోచనలు... లక్ష్యాలు.. ఆనందాలు.. సకల సంపదలు.. ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ ఒకరినోకరు 2018 నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలుకుతూ ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం వరకు యువత ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా యువకులు ప్రతి గ్రామంలో కేక్‌లను కట్ చేశారు. హ్యాపీ న్యూఇయర్ అంటూ కేరింతలు పెడుతూ కొత్త ఏడాదికి స్వాగతం పలికారు.

ఆలయంలో పోటెత్తిన భక్తులు

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ఆలయంతో పాటు చిన్నరాజమూర్ ఆంజనేయస్వామి ఆలయం, లక్ష్మీపల్లి కనకదుర్గ ఆలయాల్లో మండలంలోని ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ఆలయాల్లో భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి తమ మొక్కులను చెల్లించుకున్నారు.

భూత్పూర్‌లో..

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం మండలంలోని పలు దేవాలయాల్లో భక్తులు బారులు తీరారు. మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో, మండల పరిధిలోని అమిస్తాపూర్ శివారులోని శ్రీసాయిసచ్చిదానంద ఆశ్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. తెల్లవారుజామున 6గంటల నుంచే భక్తులు దర్శనం కోసం వేచి ఉన్నారు. అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. శ్రీసాయి సచ్చిదానంద ఆశ్రమం సమీపంలో రోడ్డుపై భారీగా ట్రాఫిక్ స్తంభించి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భూత్పూర్ పోలీసులు ట్రాఫిక్‌ను కంట్రోల్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, ఆశ్రమ నిర్వాహకులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

మూసాపేటలో..

డిసెంబర్ 31వ తేదిన ఆదివారం రావడంతో గ్రామాల్లో దూం ధాంగా రాత్రి మొత్తం దావత్‌లు చేసుకుటూ సంతోషంగా గడిపారు. తెల్లవారగానే సోమవారం ఆయా గ్రామాల్లోని మండల ప్రజలు కుటుంబ సమేతంగా ఆలయాలకు వెళ్లి ఈ ఏడాది మొత్తం సుఖ సంతోషాలతో ఉండేలా చూడాలని వేడుకుంటూ ఎవరికి వారు తమ ఇష్టదైవానికి అభిషేక, అర్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యార్థులు చదువు భాగసాగడంతో పాటు, ఉత్తమ మార్కులు వచ్చేలా చూడాలని, నిరుద్యోగులు ఈ ఏడాదైనా మాకు ఉద్యోగం వచ్చేలా చూడాలని కోరుకున్నారు. కొంతమంది కుటుంబ కుటుంబ సమేతంగా ఉదయం నుంచి సాయంత్ర వరకు ఆలయాల వద్దనే కాలక్షేపం చేయగా, మరి కొంతమంది సినిమాలకు, పార్కులకు వెళ్లి సంతోషంగా గడిపారు.



దేవరకద్ర: దర్శనం కోసం బారులు తీరిన భక్తులు



కేక్ కట్ చేస్తున్న దృశ్యం



సాయిబాబాకు అర్చన చేస్తున్న భక్తులు



భూత్పూర్: శ్రీ సాయిసచ్చిదానంద ఆశ్రమంలో బారులు తీరిన భక్తులు

జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

దేవరకద్ర, నమస్తే తెలంగాణ: మండలంలోని గోపన్‌పల్లి గ్రామ యువజన సంఘం ఆధ్వర్యంలో జనవరి 7 నుంచి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు నందీశ్వర్, కృష్ణ, దశరథ్, రామస్వామి, రాజులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. టోర్నిలో పేర్లు నమోదు చేసుకునేందుకు ఎంట్రీ ఫీజు రూ.1000 చెల్లించాలన్నారు. మొదటి బహుమతి రూ.10వేలు, రెండవ బహుమతి రూ.5వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9603009319, 9989631228, 9949503526కు సంప్రదించాలని కోరారు.

4న వ్యాసరచన పోటీలు

అడ్డాకుల: మండల పరిధిలోని శాఖాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జనవరి 4వ తేదీ నుంచి జీకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ అధ్యక్షుడు గణేష్ తెలిపారు. వివేకానంద జయంతిని పురస్కరించుకుని యువజన వారోత్సవాలలో భాగంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 8,9,10వ తరగతులకు చెందిన విద్యార్థులు పోటీలలో పాల్గొనాలనుకుంటే శాఖాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. గ్రామాభివృద్ధిలో విద్యార్థులు, యువకులు పోషించాల్సిన పాత్ర అనే అంశంపై ఈ పోటీలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి జనవరి 26వ తేదీన బహుమతులు ప్రధానం చేయటం జరుగుతుందని, ఈ అవకాశాన్ని మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు



ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్న నాయకులు

అడ్డాకుల: మండల పరిధిలోని మూడు గ్రామాలకు బీటీ రోడ్లు మంజూరు చేసినందుకు దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి టీఆర్‌ఎస్ మండల నాయకులు సోమవారం కృతజ్ఞతలు తెలిపారు. మండల పరిధిలోని రాంచంద్రాపురం, తిమ్మాయి పల్లి, రాచాల నుంచి కౌకుంట్లకు బీటీ రోడ్డులను మంజూరు చేసినట్లు టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నాగార్జున్‌రెడ్డి తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యేను కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తిరుపతి రెడ్డి, చక్రధర్ రెడ్డి. భీంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరెంటు, నీళ్లను వృథా చేయొద్దు

- టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఇంద్రయ్యసాగర్

మూసాపేట: ఎవరూ ఊహించని విధంగా తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా అమలు చేసిందని, అందుకు రైతులు జాగ్రత్తలు పాటిస్తూ కరెంటు, నీళ్లను వృథా చేయొద్దని టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఇంద్రయ్యాసాగర్ అన్నారు. మండలలోని నిజాలాపూర్ గ్రామంలో సోమవారం గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24 గంటల కరెంటు సరఫర చేయడం ఎంతో సంతోషకరమైన విషయమని, రైతులకు కరెంటు కష్టాలు తీరినట్లు చెప్పారు. అదే విధంగా ప్రభుత్వం చేస్తున్న కృషిలో రైతులు కూడా భాగస్వాములు కావాలని, గతంలో ఉన్న ప్రభుత్వాలు సృష్టించిన కరెంటు కష్టాలను తట్టుకొని, పంటలను కాపాడుకోవడం కోసం వ్యవసాయ బోరుబావులకు ఏర్పాటు చేసిన ఆటో స్టార్టర్లను తొలగించాలని, అప్పటి వరకు అవసరం ఉన్న మేరకే మోటర్లను నడుపుతూ ఆ తర్వాత మోటర్లను బంద్ చేసుకోవాలని సూచించారు. లేదంటే కరెంటు వృధా కావడంతో పాటు, భూగర్భ జలం కూడా తగ్గి పోతుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను కరెంటు, నీళ్లను వృధా కానీయోద్దని,రైతుల కష్టాలను తీర్చినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మండల రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

క్రీడలతోనే మానసికోల్లాసం

దేవరకద్ర, నమస్తే తెలంగాణ: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని గ్రామ యువజన సంఘం నాయకుడు కిషన్‌రావు అన్నారు. మండలంలోని కౌకుంట్ల గ్రామంలో వారం రోజులు నిర్వహించిన క్రికెట్ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడులు ఎంతో ముఖ్యమన్నారు. గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి జాతీయ స్థాయిలో రాణించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు, ఫాస్టర్ మనోహర్, జయన్న, రాజు, రాజన్న, కృపదానం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జడ్పీటీసీ జన్మదిన వేడుకలు



వేడుకల్ని నిర్వహిస్తున్న టీఆర్‌ఎస్ నాయకులు

భూత్పూర్: మండల కేంద్రంలోని చౌరస్తాలో సోమవారం జడ్పీటీసీ రాచూరిచంద్రమౌళి 73వ జన్మదిన వేడుకల్ని టీఆర్‌ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చౌరస్తాలో కార్యకర్తల సమక్షంలో కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో మండల టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సత్తూర్‌బస్వరాజ్‌గౌడ్, మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ, మండల నాయకులు నాయకులు సత్తూర్‌నారాయణగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, అశోక్‌గౌడ్, తిరుపతయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సగర సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

మూసాపేట: మండలంలోని నిజాలాపూర్ గ్రామంలో సగర సంఘం క్యాలెండర్లను సంఘం అధ్యక్షుడు మోత్కాయల భీమయ్య ఆధ్వర్యంలో సోమవారం గ్రామ దేవాలయం వద్ద ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ ఇంద్రయ్యసాగర్, ఎంపీటీసీ సభ్యురాలు సుగుణమ్మ హాజరయ్యారు. సగర సంఘం పేరుతో ముద్రించిన 500 క్యాలెండర్లను సంఘం సభ్యులతో పాటు కలిసి ఆవిష్కరించి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం ప్రధానకార్యదర్శి మున్గాల్‌చేడ్ భీమన్న, కోశాధికారి వీ రాంచందర్, గౌరవ సలహాదారులు పెద్ద మన్యంకొండ, పల్లెరవితో పాటు, గ్రామ పెద్దలు, సగర సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు టీ మాస్ సమావేశం

భూత్పూర్: మండల కేంద్రంలో టీ మాస్ సమావేశాన్ని మంగళవారం నిర్వహిస్తున్నట్లు టీ మాస్ జిల్లా అధ్యక్షుడు కురుమూర్తి, మండల నాయకుడు ఏశమోని శ్రీనువాసులు సంయుక్త ప్రకటనలో సోమవారం తెలిపారు. ఈ సమావేశానికి ప్రజాసంఘాలు, సామాజిక వేత్తలు, కుల సంఘాల నాయకులు, యువజన సంఘాల నాయకులు విధిగా హాజరు కావాలని వారు కోరారు.

చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

భూత్పూర్: మండల కేంద్రంలోని సియోన్ చర్చిలో సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనల్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ ప్రభుదాస్ మాట్లాడుతూ ప్రపంచంలో దేవుడు ఒక్కడే, వివిధ రూపాల్లో కొలవవచ్చని, అందుకు మతాలు అనేవి మార్గాలుగా ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. ఎవ్వరి నమ్మకాలు వాళ్లకు ఉంటాయని, వాటిని ఇతరులు విస్మరించడం సరికాదని ఆయన తెలిపారు.

నారాయణపేట
ntnews.com ntmbnr.com

ప్రమాద భరితంగా.. కల్వర్టులు


ప్రమాద భరితంగా ఉన్న కల్వర్టు

మరికల్ : మండలంలోని కన్మనూర్ నుంచి ఉందెకోడ్‌కు వెళ్లే రహదారిపై కల్వర్టులు ప్రమాదభరితంగా ఉన్నాయి. కన్మనూర్ గ్రామ సమీపంలో మన్నేవాగు నుంచి ఉందెకోడ్ గ్రామ చెరువు నింపేందుకు తీసిన కాల్వ దగ్గర నిర్మించిన కల్వర్టు కూలడంతో గతంలో అనేక మందికి గాయలయ్యాయి. ప్రస్తుతం ఈ కల్వర్టు పూర్తిగా ధ్వసమయింది. అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. రోడ్డు మలుపు ప్రమాదభరితంగా కల్వర్టు ఉండడం వల్ల కొంచెం వాహనం అదుపు తప్పితే నేరుగా కాలువలో పడతారు. ఈ కాలువ సుమారు 60 ఫీట్ల లోతు ఉండడంతో బిక్కుబిక్కుమంటూ సమీప గ్రామస్తులు ప్రయాణిస్తున్నారు. కాలువలో పడితే ప్రాణాలు గాలిలో కలినట్టే. కాలువలో పడితే బయటికి తియ్యలేని పరిస్థితి ఉంది. అధికారులు, పాలకుల నిర్లక్ష్యం వల్ల ఈ కల్వర్టు మరమ్మతుకు నోచుకోవడం లేదని కన్మనూర్, ఉందెకోడ్, రాయికోడ్ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నోరు లేని మూగజీవాలు ఇప్పటికే ఎన్నో గాయాలపాలయ్యాయని ఆరోపించారు. అలాగే నారాయణ పేట ప్రధాన రహదారిపై మరికల్ నుంచి అప్పంపల్లి వరకు ఉన్న మూడు కల్వర్టులు పూర్తిగా కనిపించడం లేదు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ప్రయాణికులు జంకుతున్నారు. ఆర్అండ్‌బీ అధికారుల పర్యవేక్షణ లేక పోవడం దీనికి తోడు రోడ్డు పక్కల ఏపుగా గడ్డి పెరగడంతో రాత్రి సమయాల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారిపై గల కల్వర్టుల మరమ్మతులు చేసి ప్రమాదాల నుంచి ప్రజలను కాపాడాలని ఆయా గ్రామస్తులు కోరుతున్నారు.



ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్నాం

కల్వర్టుపై ప్రయాణించాలంటే భయాందోళనకు గురవుతున్నాం. రాత్రి సయయంలో ఈ రహదారిపై ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణం చేస్తున్నం. ఎదురుగా ఏవైన వాహనాలు వస్తే కల్వర్టులో పడే అవకాశం ఉంది. అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు.

-రఘు, ఉందేకోడ్

మరమ్మతులు చేయాలి

అధికారులు వెంటనే కల్వర్టులకు మరమ్మతులు చేయాలి. కల్వర్టు పూర్తిగా ధ్వంసం కావడంతో ఎంతోమందికి గాయాలయ్యాయి. మలువు దగ్గర కల్వర్టు ప్రహరీ కూలడంతో రాత్రి వేళ ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. అధికారులు స్పందించి ప్రహరీ నిర్మాణం చేపట్టాలి.

-రవీందర్, కన్మనూర్



7న ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరం

నారాయణపేట టౌన్ : నవోదయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ వారి ఆధ్వర్యంలో నారాయణపేట డివిజన్ ఎంప్లాయిస్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీన ఉదయం 10 గంటలకు పట్టణంలోని సిటిజన్స్ క్లబ్ ఆవరణలో ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట్రాములు, కార్యదర్శి యం. కృష్ణభగవాన్‌లు ప్రకటనలో పేర్కొన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థోపెడిక్ వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. పూర్తి వివరాల కోసం 9985444674, 9440835562కు సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

డీఎస్పీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సీఐ, ఎస్ఐలు

నారాయణపేట టౌన్ : నారాయణపేట డీఎస్పీ శ్రీధర్‌కు సబ్ డివిజన్ పరిధిలోని ఆయా సర్కిల్‌లకు చెందిన సీఐలు, ఎస్ఐలు స్థానిక కార్యాలయంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పేట, మక్తల్ సీఐలు ఎర్రంశెట్టి రామకృష్ణ, వెంకట్, ఆయా మండలాల ఎస్ఐలు నాగపురి మధుసూదన్‌గౌడ్, నరేష్, నర్సయ్య, యాదగిరి, కృష్ణయ్య, రామకృష్ణ, అందె వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు పండ్లు పంపిణీ


విద్యార్థులకు పండ్లు పంపిణీ చేస్తున్న అయ్యప్పలు

నారాయణపేట టౌన్ : పట్టణంలోని యాద్గీర్‌రోడ్ సమీపంలో గల గురుకుల పాఠశాలలో సోమవారం అయ్యప్పస్వాములు న్యూయర్ వేడుకల సందర్భంగా విద్యార్థులకు పండ్లు, ప్రసాదాన్ని విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగి ఉన్నత స్థానానికి చేరుకోవాలని స్వాములు సూచించారు. ఈ సందర్భంగా 200 మంది విద్యార్థులకు పండ్ల పంపిణీని చేశారు. కార్యక్రమంలో అయ్యప్పస్వాములు ఉమాపతి, మోహన్, తమ్మలిరాము, రాము, చక్రధర్, చెన్నారెడ్డి, ప్రభాకర్‌వర్ధన్, సిద్రామప్పలు పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవనం మంజూరీపై హర్షం

కోయిల్‌కొండ : మండల కేంద్రంలో ఎంపీ ఏపీ జితేందర్‌రెడ్డి నిధులనుంచి నాయీబ్రాహ్మణ కమ్యూనిటీ భవన నిర్మాణానికి కేటాయించడం పై కోయిల్‌కొండ నాయీ బ్రాహ్మణసేవాసంఘం నాయకులు రామస్వామి, కృష్ణయ్య, శ్రీనివాసులు, తిరుపతి, రఘుపతి సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం నాయీబ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పిస్తుందని పేర్కొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహాపూజ

నారాయణపేట రూరల్ : నారాయణపేట మండల పరిధిలోని సింగారం గ్రామంలోని అశోక్ గురుస్వామి స్వగృహంలో సోమవారం అయ్యప్ప స్వామి మహాపూజను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పుష్పర్చన, పంచామృతాభిషేకం, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ సందర్భంగా పాడిన పాటలు అందరిని ఆలరించాయి. అనంతరం అయ్యప్ప, శివ స్వాములకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో గురుస్వాములు వెంకటప్ప మేస్త్రి, రమేష్, నారాయణ, రాములు, గోవింద్, సుదర్శన్, విజయ్ పాల్గొన్నారు.


అయ్యప్ప స్వామి విగ్రహానికి అభిషేకం చేస్తున్న స్వాములు

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కోస్గి : రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అన్నకిష్టప్ప అన్నారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా తెలంగాణలో సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. దేశంలోనే నంబర్‌వన్ స్థానానికి మన ముఖ్యమంత్రి ఎదిగారన్నారు. ఉచితంగా 24 గంటల కరెంటును సరఫరా చేయడం హర్షనీయమన్నారు.


మాట్లాడుతున్న అన్నకిష్టప్ప

ఆటో మేటిక్ స్టాటర్లను తొలగించాలి

మండలంలోని రైతన్నలు ఆటోమేటిక్ స్టాటర్‌లను స్వచ్ఛందంగా తొలగించాలని కోరారు. గతంలో విద్యుత్ సమస్యతో ఎప్పుడు కరెంట్ వస్తుందో.. పోతుందో తెలియని పరిస్థితి ఉండేదన్నారు. ప్రస్తుతం నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పాటు 24 గంటల పాటు కరెంటు తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ పూర్తి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

వివేకానందుని స్ఫూర్తితో ముందుకు సాగుదాం

మరికల్ : స్వామి వివేకానందుని స్ఫూర్తితో యువకులమంత ముందుకు సాగుదామని మరికల్ యువక మండలి నూతన అధ్యక్షుడు ఆంజనేయులు అన్నారు. సోమవారం మరికల్ యువక మండలి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ గ్రామభివృద్ధిలో యువకుల పాత్ర కీలకమన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి గ్రామాభివృద్ధి కోసం పూర్తి స్థాయిలో సహాయ సహకారం అందించి ఉత్తమ యువక మండలిగా నిలువాలని కోరారు.

గతంలో అధ్యక్షుడిగా కొనసాగిన రఘువేందర్‌రెడ్డిని నూతన కమిటీ ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. నూతన అధ్యక్షుడిగా ఆంజనేయులు, ఉపాధ్యక్షుడిగా శేఖర్, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా ఎ.శ్రీనివాసులు, శివకుమార్, కోశాధికారిగా పటనయ్య, క్రీడా కార్యదర్శులుగా మోయిన్, రవి, సంస్కృతిక కార్యదర్శిగా రాఘవేందర్, మల్లయ్యలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సూర్యప్రకాష్, వీరబసంత్, హరిప్రసాద్, పేరి రాజేశ్వర్‌రెడ్డి, మల్లయ్య, నారాయణ, శ్రీనివాసులు, యువకులు పాల్గొన్నారు.

చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి

మద్దూరు : కేంద్ర ప్రభుత్వం బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం తాలూకా అధ్యక్షుడు మన్నె బస్వరాజ్ యాదవ్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ పార్లమెంటులో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేస్తూ బిల్లును ఆమోదించాలని కోరారు. బీసీలకు జనాభాపరంగా బడ్జెట్‌ను కేటాయించాలని కోరారు. బీసీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న గత సంవత్సరం స్కాలర్‌షిప్ నిధులను విడుదల చేయాలని కోరారు. నిరుద్యోగులకు సబ్సిడీ రుణాల యూనిట్లను పెంచాలని, బ్యాంకులతో సంబంధం లేకుండా రుణాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో బీసీ నాయకులు నర్సిములు, ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

నిరంతర విద్యుత్ సరఫరా పట్ల హర్షం

నారాయణపేట టౌన్ : రైతుల అభ్యున్నతి కోసం టీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేయడం అభినందనీయమని రైతు సంఘం నాయకులు వెంకోబా సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రైతులు గతంలో కరెంట్ కష్టాలతో ఇబ్బందులు పడేవారని ప్రస్తుతం అలాంటి ఇబ్బందులు ఉండవని ఆయన తెలిపారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. సీఎం కేసీఆర్‌కు, అదేవిధంగా నియోజకవర్గ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డికి రైతుల తరపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మరికల్‌లో..

మరికల్ : రాష్ట్రంలో 24 గంటల కరెంట్ ఇవ్వడంపై ధన్వాడ, మరికల్ మండలాల రైతులు హర్షవ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో ఎంపీపీ బుచ్చప్ప, మరికల్ సర్పంచ్ లక్ష్మీరామస్వామి ఉన్నారు.

ఘనంగా కొత్త సంవత్సర వేడుకలు

నారాయణపేట రూరల్ : పేట మండలంలోని జాజాపూర్, సింగారం, అమ్మిరెడ్డిపల్లి, కోటకొండ, అప్పిరెడ్డిపల్లి గ్రామాలతో పాటు తదితర గ్రామాలలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను యువకులు, చిన్నారులు ఘనంగా జరుపుకున్నారు. పాత సంవత్సరానికి ఆదివారం అర్ధరాత్రి 12 గం||లకు వీడ్కోలు పలికి నూతన సంవత్సరానికి స్వాగతిస్తు యువకులు, చిన్నారులు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా యువకులు, చిన్నారులు కేకులు కట్ చేసి డ్యాన్స్‌లు చేస్తూ పటాకులు కాలుస్తు ఆనందంతో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

కోస్గిలో..

కోస్గి : కోస్గి మండలంలో 2018 కొత్త సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన యువకులు, యువతులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 31 వ తేదీ అర్ధరాత్రిలో యువత కేరింతలు కొడుతూ నూతన ఉత్సాహంతో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

మద్దూరులో..

మద్దూరు : మండలంలో నూతన ఆంగ్ల సంవత్సరం వేడుకలను ఆది, సోమవారాల్లో ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో యువజన సంఘాల సభ్యులు, యువకులు, విద్యార్థులు కొత్త సంవత్సర ఆరంభ వేడుకల్లో కేక్‌లు కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. గ్రామాల్లోని పలు వీధుల్లో ప్రత్యేక వేదికలు ఏర్పాటు చేసి డ్యాన్సులు చేస్తూ కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ధన్వాడలో..

ధన్వాడ : మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అర్ధరాత్రి 12 గంటలు దాటిన తర్వాత యువకులు, విద్యార్థులు కేరింతలు, ఆనందోత్సవాల మధ్య నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. పలువురు యువకులు ప్రత్యేకంగా కేక్‌లు కట్ చేశారు. యువకులు డీజేలు పెట్టుకోని నృత్యాలు చేశారు.

కోయిలకొండలో..

కోయిల్‌కొండ : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఆదివారం రాత్రి యువకులు, పెద్ద ఎత్తున నూతన సంవత్సరాల సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. అర్ధరాత్రి కేకులు కట్ చేసి డ్యాన్స్‌లు చేస్తూ కేరింతలు కొడుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు.

మరికల్‌లో..

మరికల్ : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, మహిళలు, చిన్నారులు, యువకులు కేరింతలు కొడుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు.



- కేక్ కట్ చేస్తున్న ఎస్పీ బి.అనురాధ

జిల్లా పోలీసు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

మహబూబ్‌నగర్ క్రైం : నూతన సంవత్సర వేడుకలను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా ఎస్పీ డాక్టర్ బి. అనురాధ తన సిబ్బందితో కలసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాంకాక్షలు తెలిపారు. సోమావారం ఆమె తన కార్యాయలంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది ఎస్పీని కలసి నూతన సంవత్సర వేడుకలలో భాగంగా పూల బోక్కెలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లడుతూ ప్రణాళికా బద్దమైన ఆలోచన, ఆచరణ మంచి ఫలితాలను ఇస్తుందన్నారు. ఎవరికి వారు ఉత్తమంగా పనిచేసేందుకు, సమిష్టిగా విజయాలను పంచుకునేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ నిన్నంటి కంటే మెరుగ్గా ఉండాలన్నా తపనతో కష్టపడడం, సమాజానికి అత్యుత్తమ సేవలు అందించాలన్న దృడ నిర్ణయంతో ముందుకు వెళ్ళాలని ఈ సందర్భంగా ఎస్పీ పేర్కోన్నారు. సమావేశంలో పాల్గోన్న అధికారులు, సిబ్బందికి ఎస్పీ శుబాంకాక్షలు తెలుపుతూ ప్రతి పోలీసు స్టేషన్‌కు కేక్ అందజేస్తూ సిబ్బందికి అందించాలని తెలిపారు. అదే విధంగా తాను పంపిన శుభాంకాక్షల లేఖలను సిబ్బందిలోని ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని అన్నారు. కార్యక్రమంర్ల అదనపు ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు, డిఎస్పీలు భాస్కర్, శ్రీధర్, ఇమ్మాన్యుయేల్, సీఐలు, ఎస్సైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆకాశంలో వింతలు

- నేడు భూమికి దగ్గరగా చంద్రుడు
- రేపు సూర్యునికి దగ్గర కానున్న భూ గ్రహం

పాలమూరు : ఈ సంవత్సరం ఆకాశంలో పలు వింతలు, విశేషాలు చోటు చేసుకోనున్నట్లు ఖగోళశాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. సూర్యుని చుట్టూ భూమి పరిభ్రమించే క్రమంలో ఈ వింతలు చోటు చేసుకుంటున్నట్లుగా శాస్త్రవేత్తలు ఇప్పటికే ఒక అంచనాకు వచ్చారు. ఈ క్రమంలో మొదటి వింతను మంగళవారం సందర్శించే అవకాశాలు ఉన్నాయి. చంద్రుడు పౌర్ణమి సందర్భంగా భూమికి అతి సమీపంలోకి రానున్నాడు. మామూలు పౌర్ణమి రోజులలో కనిపించే దృశ్యం కన్నా 10% పెద్దదిగా చంద్రుడు కనిపించే అవకాశాలు ఉన్నట్లుగా నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ఈ దృశ్యాన్ని మంగళవారం సాయంత్రం నుంచి మరుసటి రోజు ఉదయం వరకు ఈ దృశ్యాన్ని తిలకించవచ్చునని నిపుణులు పేర్కొంటున్నారు. 3న భూమి తన పరిభ్రమణంలో భాగంగా సూర్యునికి కొంత చేరువ కావడంతో సూర్యుని ఆకారం మరింత పెద్దదిగా కనిపించనుంది. 3,4తేదీల్లో రాత్రి వేళలల్లో సప్తఋషి మండలం కిందివైపు క్వాడ్రన్ ట్రిడ్ రేడియంట్ దగ్గర నుంచి ఉల్కాపాతం సంభవిస్తుంది. గంటకు 15 నుంచి 20 ఉల్కలు భూమి వైపుకు రానున్నాయి. పౌర్ణమి తర్వాత రోజు కాబట్టి ఆ వెన్నెల వెలుగులో సరగ్గా కనిపించకపోవచ్చు. ఈనెల 31న తిరిగి రెండవసారి బ్లూమూన్‌ను తిలకించవచ్చు. కాని అదేరోజు చంద్రోదయం సమయం నుంచే సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా పూర్తిగా చూడలేము. కాగాఈ సంవత్సరం ప్రతి నెలలో ఆకాశంలో కొన్ని వింతలు, విశేషాలు చోటు చేసుకోనున్నాయని, వాటిలో కొన్నింటిని స్వయంగా మనం చూడగలమని, మరికొన్ని ప్రాంతాలకు పరిమితమై ఉంటాయని ఖగోళ శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.



మంగళ వారం పెద్దదిగా కనిపించనున్న చంద్రుడు పక్కన (సాధారణ రోజులో చంద్రుడు)

అవగాహన కల్పించాలి

ఈ సంవత్సరం ఆకాశంలో ఎన్నోన్నో వింతలు, విశేషాలు చోటు చేసుకోనున్నాయి. గ్రహాల పరిభ్రమణం తదితర కారణాలతో ఈ వింతలు, విశేషాలు చోటు చేసుకోనున్నాయి. ప్లానెటరీ సొసైటీ ఆఫ్ ఇండియా వారు ఈ వింతలపై ఎప్పటికప్పుడు పరిశోధనలు చేసి ప్రజలకు తెలియజేస్తున్నారు. ఏ నెలకు ఆ నెలలో సంభవించే విశేషాలను శాస్త్రవేత్తలు గుర్తించి ముందుగానే ప్రకటిస్తారు. ఈ నెలలో జరిగే విశేషాలను ప్లానెటరీ సొసైటీ ఇండియా వారు ప్రకటించారు. మంగళ, బుధ, గురు వారాల్లో ఆకాశంలో చోటు చేసుకునే విశేషాలను నేరుగా చూడవచ్చు. జిల్లాలోని ఆయా పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులకు ఈ వింతలు, విశేషాలను చూయించి అవగాహన కలిగించాలి



– శరత్‌కృష్ణ, జిల్లా సైన్స్ అధికారి, మహబూబ్‌నగర్



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి

ఆలయాల్లో ఎమ్మెల్యే పూజలు

మక్తల్, నమస్తేతెలంగాణ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి దంపతులు పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టెం మాట్లాడుతూ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలను నియోజకవర్గ ప్రజలకు తెలిపారు. నూతన ఏడాదిలో నూతన ఉత్తెజంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కృష్ణ, మాగనూర్ మండలాలోని పలు పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కోనసీమను తలపిస్తున్న పాలమూరు

- దేశ చరిత్రలో ఏ సీఎం చేయని సహసం రైతులకు 24గంటల కరెంటు
- మంత్రి జూపల్లి కృష్ణారావు
- ఎల్లూరు మిషన్‌భగీరథ వద్ద మోటరు ప్రారంభం

నెట్‌వర్క్ : ఉమ్మడి పాలమూరు జిల్లాలో పెండిగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను మూడున్నరేళ్లలో పూర్తిచేసి, అవిభక్త పాలమూరు జిల్లాలో 7.50లక్షల ఎకరాల్లో పచ్చని పంటలతో కోనసీమను తలపిస్తుందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం సాయంత్రం కొల్లాపూర్ మండలంలోని ఎల్లూరు మిషన్‌భగీరథ వద్ద పంపుహౌస్, కలెక్షన్‌వెల్‌ను పరిశీలించిన అనంతరం మోటరును ఆన్‌చేసి నీటి పంపింగ్ విధానాన్ని పరిశీలించారు. అనంతరం అక్కడే మంత్రి విలేకర్లతో మాట్లాడారు. తరతరాలుగా ఆవేదనకు గుర్తై అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతులకు దేశ చరిత్రలో ఏ సీఎం చేయని సాహసం సీఎం కేసీఆర్ చేసి రైతులకు 24గంటల విద్యు త్‌ను అందించారన్నారు. గతంలో రైతుల బోర్లు, బావులను అద్దెకు తీసుకొని ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా జరిగేదని వాటి బిల్లుల మంజూరు కోసం కాంట్రాక్టర్లు పడిన కష్టాలు అంతా ఇంతా కాదన్నారు. ఎవరి ఊహలకు అందని విధంగా సీఎం కేసీఆర్ ప్ర తిష్టాత్మకంగా తీ సుకొని ఉమ్మడి పాలమూరు జిల్లాలో ప్రతి ఇంటి నట్టింట్లోకి రక్షిత తాగునీటిని అందించనున్న ట్లు ఆయన తెలిపారు.



మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

అవిభక్త పాలమూరు రంగారెడ్డి, నల్గొండ జిల్లాలోని 22వేల గ్రామాలకు తాగునీరు అందించటానికి 1050 వేల కిమీ మేర పైపులైన్ ద్వారా రక్షిత నీటిని అందించనున్నట్లు మంత్రి వివరించారు. ఎల్లూరు మిషన్‌భగీరథ సెగ్మెంటు నుంచి 50లక్షల మందికి రక్షిత తాగునీరు అలాగే పరిశ్రమలకు నీటి వసతి అందించటం జరుగుతున్నదన్నారు. గతంలో చాలా మంది సీఎంలు నిరంతర విద్యుత్ అందిస్తామని చెప్పి విఫలమయ్యారని వివమర్శించారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయటంతో పాటు పాలమూరు ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయ, ఈ ప్రాజెక్టు పూర్తి అయితే పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల బీడు పొలాలు పచ్చని పంటలతో కళకళలాడతా యన్నారు.

అంతకుముందు నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్‌చెర్మన్ ఎగ్బాల్, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాజేష్, నాయకులు మహేష్, స్వామి, రహీం, బాలు, జాఫర్, చంద్రశేఖశెట్టి, నరసింహ్మా, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

Mean deviation of 6,7,10,12,13,4,12,16 ?

For Feedback... vijetha.nt@gmail.com

SENIOR INTER



MEASURES OF DISPERSION

Range, mean deviation, variance and standard deviation are some measures of dispersion for ungrouped and grouped data.

Mean of ungrouped data $(\bar{x})$ = $\frac{\textit{sum of the observations}}{\textit{number of observations}}$

Mean of grouped (Discrete) data $(\bar{x}) = \frac{\Sigma f_i x_i}{N}$ where $N = \Sigma f_i$

Mean of grouped (Continuous) data $(\bar{x}) = \frac{\Sigma f_i x_i}{N}$ **where** $N = \Sigma f_i x_i$ = Midpoints class intervals

Median of the ungrouped data(M) $=(\frac{n+1}{2})$th item, for n is odd

Average of $\frac{n}{2}, \frac{n+1}{2}$th items for n is even

Median for grouped data (M) $= l + (\frac{n}{2} - m)\frac{c}{f}$ Median class = class of $\frac{n}{2}$th item, l = lower limit of the median class, C = width of the class interval, f = frequency of the median class, m = cumulative frequency of the class just preceding the median class.

Mean from the deviation method (Short cut method) $\bar{x} = A + C(\frac{\Sigma f_i d_i}{N})$ where A = Assumed mean, C = width of the class, $d_i = \frac{x_i - A}{C}$

Mean Deviation (M.D) of ungrouped data about mean $= \frac{\Sigma|x_i - \bar{x}|}{n}$

Mean Deviation (M.D) of ungrouped data about median $= \frac{\Sigma|x_i - M|}{n}$

Mean Deviation (M.D) of ungrouped data about mean $= \frac{\Sigma f_i|x_i - \bar{x}|}{n}$

Mean Deviation (M.D) of grouped data(discrete data) about median $= \frac{\Sigma f_i|x_i - M|}{n}$ where M= the xi whose c.f. is equal or just greater than $\frac{N}{2}$ = N = Σf_i

Mean Deviation (M.D) grouped data (continuous data) about mean $= \frac{\Sigma f_i|x_i - \bar{x}|}{N}$ where $\bar{x}$ is calculated mean using step deviation.

Mean Deviation (M.D) of grouped data (discrete data) about median $= \frac{\Sigma f_i|x_i - M|}{n}$ where $M = l + \frac{c}{f}(\frac{N}{2} - m)$

variation of grouped (discrete)data $= \sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n}$

Standard deviation $\sigma = \sqrt{\frac{\Sigma(x_i - \bar{x})^2}{n}}$

coefficient of variance = C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

or C.V = $\frac{\textbf{Standard Deviation}}{\textbf{Mean}}$

SHORT ANSWER QUESTIONS

1.Find the mean deviation for the data 6, 7, 10, 12, 13, 4, 12, 16.

Sol: Given the observations 6, 7, 10, 12, 13, 4, 12, 16 are 8 in number i.e., n = 8

Mean $(\bar{x}) = \frac{6+7+10+12+13+4+12+16}{8} = \frac{80}{8}$ = 10, the deviations from the mean $(x_i - \bar{x})$ are 6-10 = -4, 7-10, = -3, 10-10 =0, 12-10 =2, 13-10 =3, 4 -12 = -8, 12-10 =2, 16-10 =6.

The absolute values of the deviations are 4, 3, 0, 2, 3, 6, 2, 6 The mean deviation about the mean(M.D.) $= \frac{\Sigma|x_i - \bar{x}|}{n}$

$= \frac{4+3+0+2+3+6+2+6}{8} = \frac{26}{8} = 3.25$

2. Find the mean deviation about median for the data 13, 17, 16, 11, 13, 10, 16, 11, 18, 12, 17.

Ans: The ascending order of the observations is 10, 11, 11, 12, 13, 13, 16, 16, 17, 17, 18, the number of observations 11 (odd). Median of the given data is M = $(\frac{11+1}{2})^{th}$observation i.e., 6th term = 13.

The deviations of observations from the median are 13 – 13 =0, 17 -13 = 4, 16-13 =3, 11-13 = -2, 13-13 =0, 10-13 = -3, 16-13 = 3, 11-13 = -2, 18 -13 = 5, 12- 13 = -1, 17-13 =4, the absolute values of the deviations are 0, 4, 3, 2, 0, 3, 3, 2, 5, 1, 4.

The men deviation from the median is M. D $= \frac{\Sigma|x_i - M|}{n}$

$= \frac{0+4+3+2+0+3+3+2+5+1+4}{11} = \frac{27}{11} = 2.45$

3. Find the variance and standard deviation for the data 5, 12, 3, 18, 6, 8, 2, 10.

Sol: Mean of the given data $\bar{x} = \frac{\Sigma x_i}{N} = \frac{5+12+3+18+6+8+2+10}{8} = \frac{64}{8} = 8$

the deviation of observations from the mean are 5-8 =-3, 12-8 = 4, 3-8 = -5, 18- 8 = 10, 6-8 = -2, 2-8 = -4, 10-8 =2 the absolute values of the deviations are 3, 4, 5, 10, 2, 0, 6, 2

variance $\sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n} = \frac{3^2+4^2+5^2+10^2+2^2+0^2+6^2+2^2}{8} = \frac{9+16+25+100+4+0+36+4}{8} = \frac{194}{8} = 24.25$

standard deviation $\sigma = \sqrt{24.25} = 4.95$

4. The coefficients of variation of two distributions are 60 and 70 and their standard deviations are 21 and 16 respectively. Find their arithmetic mean.

Sol: Given coefficient of variance of first distribution is C.V = 60

we know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

$=> \bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{21}{60} \times 100 = 35$

coefficient of variance of second distribution is C.V = 70

we know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

$=> \bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{16}{70} \times 100 = 22.85$

LONG ANSWER QUESTIONS

5. Find the mean deviation about the mean for the given data using step deviation method.

Marks obtained	0-10	10-20	20 - 30	30 - 40	40-50
Num— stu-	5	8	15	16	6

Sol:

Class	fi	xi	di = $\frac{x_i - A}{10}$	fidi	$\lvert x_i - \bar{x}\rvert$	fi $\lvert x_i - \bar{x}\rvert$
0-10	5	5	-2	-10	22	110
10-20	8	15	-1	-8	12	96
20-30	15	25 A	0	0	2	30
30-40	16	35	1	16	8	128
40-50	6	45	2	12	18	108
	50			10		472

N = 50, mean $\bar{x} = A + C\left[\frac{\Sigma f_i d_i}{N}\right] = 25 + 10\left[\frac{10}{50}\right]$ = 25 +2 = 27, mean deviation about the mean

M.D. $= \frac{1}{N}\sum_{i=1}^{5} fi\,|x_i - \bar{x}|$

$= \frac{1}{50}(472) = 9.44$

INTER SPECIAL MATHS - II A

6. Calculate the variance and standard deviation of the following continuous frequency distribution.

Marks	30 - 40	40 - 50	50 - 60	60 - 70	70 - 80	80 - 90	90 - 100
Num- of stu-	3	7	12	15	8	3	2

Sol:

Class	fi	xi	di = $\frac{x_i - 65}{10}$	d_i^2	fidi	fid_i^2
30-40	3	35	-3	9	-9	27
40-50	7	45	-2	4	-14	28
50-60	12	55	-1	1	-12	12
60-70	15	65	0	0	0	0
70-80	8	75	1	1	8	8
80-90	3	85	2	4	6	12
90-100	2	95	3	9	6	18
	50				-15	105

N = 50, $\Sigma f_i d_i = -15, \Sigma f_i d_i^2 = 105$

variance $= \sigma^2 = c^2\left[\frac{\Sigma fid i^2}{N} - \left(\frac{\Sigma fidi}{N}\right)^2\right]$ =

$= 10^2\left[\frac{105}{50} - \left(\frac{-15}{50}\right)^2\right]$

$= 100\left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{105(50)}{50(50)} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{5250-225}{2500}\right] = \frac{5025}{50} = 201$

standard deviation $\sigma = \sqrt{201} = 14.18$

7. Find the variance and standard deviation of the following distribution

xi	4	8	11	17	20	24	32
fi	3	5	9	5	4	3	1

Sol: N= Σf_i = 3+5+9+5+4+3+1 =30 and $\Sigma f_i x_i$ = 4(3)+8(5)+11(9)+17(5)+20(4)+24(3)+32(1) = 420, $\bar{x} = \frac{\Sigma f_i x_i}{N} = \frac{420}{30} = 14$

B. LAXMINARAYANA
M.Sc., B.Ed.,
Senior Maths Faculty
9849386253



xi	fi	fixi	$x_i - \bar{x}$	$(x_i - \bar{x})^2$	$fi \times (x_i - \bar{x})^2$
4	3	12	-10	100	300
8	5	40	-6	36	180
11	9	99	-3	9	81
17	5	85	3	9	45
20	4	80	6	36	144
24	3	72	10	100	300
32	1	32	15	225	324

Variance $\sigma^2 = \frac{\Sigma fi(x_i - \bar{x})^2}{n} = \frac{1374}{30} = 45.8$

Standard deviation $\sigma = \sqrt{45.8} = 6.77$

PRACTICE QUESTIONS

1.Find the mean deviation about the mean for the 38, 70, 48, 40, 42, 55, 63, 46, 64, 45.

2. Find the mean deviation about the mean for the 3, 6, 10, 4, 9, 10.

3. Find the mean deviation about median for the data 4, 6, 9, 3, 10, 13, 2.

4. Find the mean deviation about median for the data 6, 7, 10, 12, 13, 4, 12, 16.

5. Find the variance and standard deviation for the data 6, 7, 10, 12, 13, 4, 8, 12.

6. Find the mean deviation about the mean for the following continuous distribution.

Marks	0 - 10	10 - 20	20 - 30	30 - 40	40 - 50	50 - 60	60 - 70
Num- suts.	6	5	8	15	7	6	3

7. Find the mean deviation about the mean for the following continuous distribution.

Sales	40 - 50	50 - 60	60 - 70	70 - 80	80 - 90	90 - 100
Num- compa ines	5	15	25	30	20	5

8. The mean of 5 observations is 4.4, their variance is 8.24. If three observations are 1, 2 and 6, then find the other two observations.

9. The arithmetic mean and standard deviation of a set of 9 items are 43 and 5 respectively. If an item of value 63 is added to that set, find the new mean and standard deviation of 10 items.


కేరింతలు కొడుతున్న యువత

నూతన సంబురం

- కొత్త ఆశలతో.. కొత్త సంవత్సరంలోకి..
- ఉత్సాహంగా సాగిన వేడుకలు
- జనసంద్రమైన 'మయూరి నర్సరీ'
- ఆలయాల్లో ప్రజల కిటకిట
- యువతీ యువకుల కేరింతలు..
- చిన్నారుల ఆట పాటలతో సందడే సందడి


మయూరీ గేట్ ముందు జనసందోహం

మహబూబ్‌నగర్ సాంస్కృతిక విభాగం: కొత్త ఆశలు.. నూతన ఉత్సాహం.. వెల్లివిరిసిన ఆనందాల మధ్య కాలగమనంలో మరో సంవత్సరం అడుగిడింది. ఎన్నో తీపి, చేదు జ్ఞాపకాలు మిగిల్చిన 2017 సంవత్సరానికి ప్రజలంతా ఆదివారం అర్ధరాత్రి వీడ్కోలు పలికారు. వెంటనే నూతన సంవత్సరం 2018కి హర్షధ్వానాతో స్వాగతం పలికారు. నూతన సంవత్సరం సంబురాలను ఘనంగా నిర్వహించుకునేందుకు ముందుగానే సిద్ధమైన ప్రజలు అందుకోసం ఆసక్తిగా ఎదురు చూశారు. సాయంకాలానికి అవసరమైన కేక్‌లు, తదితర స్వీట్లను సిద్ధం చేసుకోవడంతో పాటు యువత పలు చోట్ల డీజేలు, డెక్కులను ఏర్పాటు చేసుకున్నారు. పలు వీధుల్లో పిల్లలు, యువకులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. అర్ధరాత్రి 12 గంటలు దాటిన వెంటనే పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ పటాకులు కాల్చి పెద్ద ఎత్తున హర్షధ్వానాలు చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. నూతన సంవత్సరం అడుగిడగానే ప్రతి ఒక్కరూ తమ తమ బంధుమిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలుపుకున్నారు. సోమవారం ఉదయాన్నే పిల్లలు, మహిళలు సంప్రదాయ దుస్తులను ధరించి ఆలయాలకు చేరుకున్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం, వేంకటేశ్వర ఆలయం, ఎల్లమ్మ దేవాలయం, పాత శివాలయంతోపాటు పలు ఆలయాలు ప్రజలతో కిటకిటలాడాయి. నూతన సంవత్సరం అన్నివిధాలా శుభాలను కలిగించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మన్యంకొండ, కురుమూర్తి స్వామి, భూత్పూర్ మండలం అమిస్తాపూర్ గ్రామ శివారులోని సాయిబాబ ఆలయాలకు సైతం జిల్లా కేంద్రం నుంచి వేలాది మంది ప్రజలు తరలి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన సంవత్సరం వేళ ఆనందంగా గడిపేందుకు పాలమూరు పట్టణ ప్రజలే కాకుండా ఉమ్మడి పాలమూరు జిల్లా నలుమూలల నుంచి, వివిధ ప్రాంతాల నుంచి జనం పెద్ద ఎత్తున మయూరీ నర్సరీకి తరలివచ్చారు. ఉదయం నుంచి రాత్రి వరకు అక్కడికి తరలివచ్చినజనం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి నూతన సంవత్సర సంబురాలను జరుపుకున్నారు. ఆహ్లాదకర వాతావరణాన్ని ఆస్వాదిస్తూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన జనానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు, సిబ్బంది తగిన చర్యలు తీసుకున్నారు. జిల్లా కేంద్రంలో కలెక్టర్ రొనాల్డ్ రోస్ తదితర అధికారులకు ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కొనుగోలు కేంద్రాలు, పూల విక్రయ కేంద్రాలు రద్దీగా మారాయి. హైదరాబాదులోని గండిపేటలో ఉన్న ఫాంహౌజ్‌లో ఎంపీ జితేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, చిట్టెం రాంమోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా టీఆర్ఎస్ ఇన్‌చార్జి అందే బాబయ్య తదితరులు హాజరయ్యారు. ఎమ్మెల్యేలు, అధికారులు, ప్రజా ప్రతినిధులకు ప్రజలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


ఎల్లమ్మ గుడిలో పూజలు




చిన్నారుల రాట్నం..








తీగలపై నడుస్తూ...


కేక్ కట్ చేస్తున్న దృశ్యం


అల్పాహారం తింటున్న దృశ్యం


జారుతున్న దృశ్యం..


బెలూన్‌తో ఆడుతున్న మహిళలు


ఊయాల ఊగుతూ..


బాతుల కొలను దగ్గర సెల్ఫీదిగుతూ..


విజయోత్సవ చిహ్నం చూపుతూ..


కేరింతలు కొడుతున్న యువత

నూతన సంబురం

- కొత్త ఆశలతో.. కొత్త సంవత్సరంలోకి..
- ఉత్సాహంగా సాగిన వేడుకలు
- జనసంద్రమైన 'మయూరి నర్సరీ'
- ఆలయాల్లో ప్రజల కిటకిట
- యువతీ యువకుల కేరింతలు..
- చిన్నారుల ఆట పాటలతో సందడే సందడి


మయూరి గేట్ ముందు జనసందోహం



మహబూబ్‌నగర్ సాంస్కృతిక విభాగం: కొత్త ఆశలు.. నూతన ఉత్సాహం.. వెల్లివిరిసిన ఆనందాల మధ్య కాలగమనంలో మరో సంవత్సరం అడుగిడింది. ఎన్నో తీపి, చేదు జ్ఞాపకాలు మిగిల్చిన 2017 సంవత్సరానికి ప్రజలంతా ఆదివారం అర్ధరాత్రి వీడ్కోలు పలికారు. వెంటనే నూతన సంవత్సరం 2018కి హర్షధ్వానాతో స్వాగతం పలికారు. నూతన సంవత్సరం సంబురాలను ఘనంగా నిర్వహించుకునేందుకు ముందుగానే సిద్ధమైన ప్రజలు అందుకోసం ఆసక్తిగా ఎదురు చూశారు. సాయంకాలానికి అవసరమైన కేక్‌లు, తదితర స్వీట్లను సిద్ధం చేసుకోవడంతో పాటు యువత పలు చోట్ల డీజేలు, డెక్కులను ఏర్పాటు చేసుకున్నారు. పలు వీధుల్లో పిల్లలు, యువకులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. అర్ధరాత్రి 12 గంటలు దాటిన వెంటనే పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ పటాకులు కాల్చి పెద్ద ఎత్తున హర్షధ్వానాలు చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. నూతన సంవత్సరం అడుగిడగానే ప్రతి ఒక్కరూ తమ తమ బంధుమిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలుపుకున్నారు. సోమవారం ఉదయాన్నే పిల్లలు, మహిళలు సంప్రదాయ దుస్తులను ధరించి ఆలయాలకు చేరుకున్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం, వేంకటేశ్వర ఆలయం, ఎల్లమ్మ దేవాలయం, పాత శివాలయంతోపాటు పలు ఆలయాలు ప్రజలతో కిటకిటలాడాయి. నూతన సంవత్సరం అన్నివిధాలా శుభాలను కలిగించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మన్యంకొండ, కురుమూర్తి స్వామి, భూత్పూర్ మండలం అమిస్తాపూర్ గ్రామ శివారులోని సాయిబాబ ఆలయాలకు సైతం జిల్లా కేంద్రం నుంచి వేలాది మంది ప్రజలు తరలి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన సంవత్సరం వేళ ఆనందంగా గడిపేందుకు పాలమూరు పట్టణ ప్రజలే కాకుండా ఉమ్మడి పాలమూరు జిల్లా నలుమూలల నుంచి, వివిధ ప్రాంతాల నుంచి జనం పెద్ద ఎత్తున మయూరీ నర్సరీకి తరలివచ్చారు. ఉదయం నుంచి రాత్రి వరకు అక్కడికి తరలివచ్చినజనం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి నూతన సంవత్సర సంబురాలను జరుపుకున్నారు. ఆహ్లాదకర వాతావరణాన్ని ఆస్వాదిస్తూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన జనానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు, సిబ్బంది తగిన చర్యలు తీసుకున్నారు. జిల్లా కేంద్రంలో కలెక్టర్ రొనాల్డ్ రోస్ తదితర అధికారులకు ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కొనుగోలు కేంద్రాలు, పూల విక్రయ కేంద్రాలు రద్దీగా మారాయి. హైదరాబాదులోని గండిపేటలో ఉన్న ఫాంహౌజ్‌లో ఎంపీ జితేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, చిట్టెం రాంమోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా టీఆర్ఎస్ ఇన్‌చార్జి అందే బాబయ్య తదితరులు హాజరయ్యారు. ఎమ్మెల్యేలు, అధికారులు, ప్రజాప్రతినిధులకు ప్రజలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


ఎల్లమ్మ గుడిలో పూజలు




చిన్నారుల రాట్నం..


తీగలపై నడుస్తూ..


కేక్ కట్ చేస్తున్న దృశ్యం


అల్పాహారం తింటున్న దృశ్యం






జారుతున్న దృశ్యం..


బెలూన్‌తో ఆడుతున్న మహిళలు


ఊయాల ఊగుతూ..


బాతుల కొలను దగ్గర సెల్ఫీదిగుతూ..


విజయోత్సవ చిహ్నం చూపుతూ..

12. రిఫ్రిజిరేటర్లలో నిలువ ఉంచిన పండ్లు, కూరగాయలు, గుడ్లు ఎక్కువ కాలం పాడవకుండా ఉంటాయి. ఎందుకు? (ఏఎస్-2)
13. నిర్మాణక్రియ, విచ్ఛిన్నక్రియకు సరైన ఉదాహరణలివ్వండి? (ఏఎస్-1)
14. పీల్చేగాలిలో ఆమ్లజని, నత్రజని ఎంత శాతం ఉంటాయి? వదిలే గాలిలో ఆ వాయువులు తక్కువగా ఉండటానికి కారణం? (ఏఎస్-1)
15. కేంద్రకపూర్వ జీవుల్లో మైటోకాండ్రియా లేనప్పటికీ శక్తి ఉత్పత్తి అవుతుంది? ఎలా? (ఏఎస్-2)

శ్వాసాంగం	శ్వాసక్రియ విధానం	జరుపుకునే జీవి
చర్మం	చర్మీయ శ్వాసక్రియ	అమీబా, కప్ప, వానపాము, జలగ
మొప్పలు	జల శ్వాసక్రియ	కప్ప, చేప, టాడ్‌పోల్, రొయ్య, పీత
ఊపిరితిత్తులు	పుపుస శ్వాసక్రియ	కప్ప, పక్షులు, సరీసృపాలు, క్షీరదాలు
వాయునాళం	వాయునాళ శ్వాసక్రియ	కీటకాలు

పై పట్టికలో ఉన్న సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)
ఎ) పుపుస శ్వాసక్రియ విధానంలో సహాయపడే శ్వాసాంగం ఏది?
బి) ఒకటి కన్నా ఎక్కువ శ్వాసాంగాలు కలిగిన జీవి ఏది?
సి) బొద్దింకలో శ్వాసక్రియకు సహకరించు నిర్మాణం ఏది?
డి) జలచర జీవులలో ఏ భాగాలు శ్వాసక్రియకు తోడ్పడతాయి?



For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

ఏ జీవిలో ఆస్యకుహరం అదనపు శ్వాసావయవం?

పోషణ - ఆహార సరఫరా వ్యవస్థ

4 మార్కుల ప్రశ్నలు

1. ఆకులలో పిండి పదార్థం ఏర్పడుతుందని రుజువుచేసే ప్రయోగంలో వాడే రసాయనాలను తెలిపి, ప్రయోగ ఫలితాలను వివరించండి? (ఏఎస్-3)
2. కిరణజన్య సంయోగక్రియలో కాంతి, నిష్కాంతి చర్యలు జరిగే క్రమాన్ని నీకు తెలిసిన విధానంలో రాయండి? (ఏఎస్-1)
3. మానవుని జీర్ణవ్యవస్థ ఫ్లో చార్టు సహకారంతో మార్గాన్ని తెలుపుతూ ఆహారం పొందే మార్పులను ఊహించి వివరించండి? (ఏఎస్-3)
4. పట్టికలో ఇచ్చిన సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి? (ఏఎస్-4)


విటమిన్	లోపంతో వచ్చే వ్యాధి	లభించే పదార్థాలు
విటమిన్-సి	స్కర్వీ	పుల్లని పండ్లు, ఉసిరి, జామ, ఆకుకూరలు
విటమిన్ - $బి_{12}$	హానికర రక్తహీనం	జీర్ణవ్యవస్థలో ఉండే బ్యాక్టీరియా
విటమిన్ - డి	రికెట్స్	కాలేయం, గుడ్లు, సూర్యకాంతి
విటమిన్ - $బి_2$	గ్లాసైటిస్	పాలు, గుడ్లు, మూత్రపిండం, ఆకుకూరలు

ఎ) పుల్లని పండ్లలో అధికంగా లభించే విటమిన్ ఏది?
బి) సూర్యకాంతి ఏ విటమిన్‌కు ప్రధాన ఆధారం?
సి) సయనోకొబాలమిన్‌ను ఏవి తయారు చేస్తాయి?
డి) నాలుక పెచ్చడం, నోటి మూలలు పగలడం ఏ వ్యాధి లక్షణాలు?

5. పోషకాహారలోప వ్యాధులు చిన్నపిల్లల్లో అధికంగా ఎందుకు కలుగుతాయో వివరించి క్వాషియార్కర్, మెరాస్మస్ వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలు తెలపండి? (ఏఎస్-1)
6. పిండి పదార్థంపై లాలాజల ప్రభావాన్ని తెలిపే ప్రయోగాన్ని పెరిస్టాలిక్ చలనాన్ని వివరిస్తూ పేర్కొనండి? (ఏఎస్-3)

2 మార్కుల ప్రశ్నలు


1. స్థూలకాయత్వంతో బాధపడుతున్నాడు. ఊబకాయం ఎందుకు సంభవిస్తుంది? నివారణ చర్యలు తెలపండి? (ఏఎస్-1)
2. నోటిలో ఆహారం సరళీకృతం కావడానికి ఉన్న అనుకూలనాలు ఏవి? (ఏఎస్-2)
3. కిరణజన్య సంయోగక్రియకు అవసరాన్ని, బాహ్య అంతర కారకాలను సమీకరణం సహకారంతో వివరించండి? (ఏఎస్-1)
4. క్లోమగ్రంథిని మిశ్రమ గ్రంథి అని నీవు ఏ విధంగా సమర్థిస్తావు?
5. కింది పటంలోని ఎ, బి, సి లను గుర్తించండి?



6. మొక్కల ప్రాముఖ్యత ఈ ఆవరణ వ్యవస్థలో అత్యధికంగా ఉంది. దీనిని సమర్థించడానికి మొక్కల పెంపకానికి సంబంధించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్-6)
7. నీకు సంబంధించిన, నీవు గమనించిన జీర్ణవ్యవస్థ, కాలేయ సంబంధ వ్యాధుల గురించి గ్యాస్ట్రో ఎంటరాలజీ వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు?(ఏఎస్-2)
8. కస్కూటా మొక్కలో నీవు గుర్తించిన ప్రత్యేక లక్షణాలు, పరాన్న జీవపోషణకు ఏ విధంగా అనుకూలిస్తాయో రాయండి?(ఏఎస్-4)


1 మార్కు ప్రశ్నలు

1. కైమ్ అంటే ఏమిటి? మానవ జీర్ణవ్యవస్థలో ఇది ఎక్కడ ఏర్పడుతుంది? (ఏఎస్-1)
2. స్వయం పోషకాలు అంటే ఏమిటి? ఉదాహరణలివ్వండి. (ఏఎస్-1)
3. పరపోషకాలు అంటే ఏమిటి? ఏ మొక్కలు ఈ లక్షణాన్ని ప్రదర్శిస్తాయి? (ఏఎస్-1)
4. ఫొటోఫాస్ఫారిలేషన్ ఏ క్రియలో జరుగుతుంది? (ఏఎస్-1)
5. కింది పటం చిన్నపేగులోని ఒక భాగం. దీని పేరేమిటి? (ఎఎస్-5)



పదో తరగతి ప్రత్యేకం జీవశాస్త్రం

6. కిరణజన్య సంయోగక్రియలో ఆమ్లజని వెలువడటాన్ని నిరూపించే ప్రయోగంలో హైడ్రిల్లా మొక్కలను ఉపయోగించడానికి కారణాలు ఏవి? (ఏఎస్-3)
7. జీర్ణ గ్రంథుల్లో అతిపెద్ద గ్రంథి ఏది? దాన్నుంచి ఏ ఎంజైమ్‌లు విడుదలవుతాయో రాయండి? (ఏఎస్-1)
8. కింది పటంలోని భాగాలను గుర్తించండి?



9. రోగికి తక్షణశక్తిని ఇవ్వడం గురించి వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్-2)

శ్వాసక్రియ - శక్తి ఉత్పాదన సంస్థ

4 మార్కుల ప్రశ్నలు

1. వాయు ప్రసార మార్గం దాని ప్రాముఖ్యత


నాసికాకుహరం	వాయువును వడపోస్తుంది, దుమ్ము, ధూళి వేరవుతాయి.
స్వరపేటిక	స్వర తంత్రులుంటాయి, మాట్లాడటం, పాటలు పాడటం చేస్తాయి.
వాయునాళం	ఊపిరితిత్తుల వరకు గాలిని తీసుకెళ్లే మార్గం
వాయుకోశ గోణులు	వాయు మార్పిడి జరుగుతుంది, చాలా చిన్న ప్రమాణాలు.

పై పట్టికలోని సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)
ఎ) పీల్చేగాలిలో దుమ్ము, ధూళి ఎక్కడ వడపోయబడతాయి?
బి) చక్కగా పాటలు పాడటానికి, మాట్లాడటానికి సహకరించే నిర్మాణం ఏది?
సి) వాయునాళానికి మరో పేరు?
డి) ఊపిరితిత్తులకు ప్రమాణాలు అని వేనినంటారు?


2. మానవునిలో శ్వాసక్రియ జరుగడానికి ఉపజిహ్వక, పక్కటెముకలు, డయాఫ్రమ్ ఏవిధంగా సహకరిస్తాయో ఊహించి రాయండి? (ఏఎస్-2)
3. కిరణజన్య సంయోగక్రియ, శ్వాసక్రియకు మధ్య భేదాలు రాయండి? (ఏఎస్-1)
4. శ్వాసక్రియ ప్రాముఖ్యతను వివరిస్తూ మొక్కల్లో ఉన్న శ్వాసక్రియ యంత్రాంగాన్ని వివరించండి? (ఏఎస్-1)
5. వాయుగోణుల్లో శ్వాస వాయువుల మార్పిడికి వ్యాపన పద్ధతి ఎలా సహకరిస్తుం దో పట సహాయంతో వివరించండి? వాయుగోణు లు సక్రమంగా పనిచేయడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏవి? (ఏఎస్-5)
6. కణశ్వాసక్రియ అంటే ఏమిటి? అది జరుగడంలో కణంలోని ఏ భాగం ప్రముఖపాత్ర వహిస్తుంది? దానికి సంబంధించి నీకు తెలిసిన అంశాలు తెలపండి?
7. మానవుని వాయుప్రసార మార్గంలోని భాగాలు, వాటి విధులను వివరించండి? (ఏఎస్-1)

2 మార్కుల ప్రశ్నలు

1. కింది పటంలో బాణాలు సూచిస్తున్న భాగాలు గుర్తించండి? (ఏఎస్-5)




2. వాయుగోణులలో వాయువుల మార్పిడి విషయమై నీవు తెలుసుకున్న విషయాలు ఏవి? (ఏఎస్-2)
3. వాయుగత వేర్ల ఆవశ్యకతను తెలుపుతూ ఈ రకమైన వేళ్లు ఏ మొక్కలో గమనించారో తెల్పండి? (ఏఎస్-1)
4. మైటోకాండ్రియాను కణశక్త్యాగారం అని ఎందుకంటారు? మైటోకాండ్రియా నిర్మాణంలో ముడుతలుపడిన భాగం పేరు, దాని విధి తెల్పండి? (ఏఎస్1)
5. గుట్కా వాడకం, పొగాకు ఉత్పత్తుల వినియోగం ఆరోగ్యానికి ప్రమాదమని నీ బాధ్యతగా భావించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్-3)
6. ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు, నివారణ చర్యల గురించి డాక్టర్‌ను ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్-2)
7. కింది పటంలో ఎ, బి స్థానంలో ఉండాల్సిన భాగాలేవి? (ఏఎస్-5)





మహమ్మద్ సలీం షరీఫ్
మండల విద్యాధికారి, నడిగూడెం.
సూర్యాపేట జిల్లా -
9948506786.

8. ఏ వాయువు సున్నపునీరు రంగును పాలవలే తెల్లగా మారుస్తుంది? ఈ పరీక్షను ఏ సందర్భంలో ఉపయోగిస్తారు? (ఏఎస్-3)
9. కిణ్వనం లేదా పులియడం అనేది ఏ రకమైన శ్వాసక్రియగా నీవు భావిస్తావు? ఏవైనా రెండు ఉదాహరణలివ్వండి? (ఏఎస్-1)
10. క్లోరోఫిల్, హిమోగ్లోబిన్ మధ్య ఉండే అణువులు ఏవి? అవి ఏ విధంగా ఉపయోగపడతాయి? (ఏఎస్-1)
11. శ్వాసక్రియ విధానంలో డయాఫ్రమ్, పక్కటెముకల పాత్రను నీవు ఏ విధంగా అభినందిస్తావు? (ఏఎస్-6)
12. ఉపజిహ్వక విధిని నీవు అతి ప్రధానమైనదిగా ఊహిస్తే అది సమంజసమేనని ఎలా సమర్థిస్తావు? (ఏఎస్-2)
13. పక్క పటంలోని రెండు పరీక్ష నాళికలలో ఏవి నింపబడి ఉన్నాయి?



1 మార్కు ప్రశ్నలు

1. లెవోయిజర్ తన ప్రయోగం ద్వారా విడిచే గాలిలో ఏ వాయువు ఉంటుందని తెలియజేశాడు? (ఏఎస్-1)
2. ఊపిరితిత్తుల క్రియాత్మక, నిర్మాణాత్మక ప్రమాణంగా దేనిని భావిస్తావు? (ఏఎస్-1)
3. స్వరపేటికను శబ్దపేటిక అనడాన్ని సమర్థిస్తూ వ్యాఖ్య రాయండి? (ఏఎస్-1)
4. రాత్రిపూట చెట్ల కింద పడుకోవద్దని పెద్దలు అంటుంటారు దానికి గల శాస్త్రీయ కారణం ఊహించి రాయండి? (ఏఎస్-2)
5. మానవ కండరాలలో ఏ ఆమ్లం చేరడం వల్ల అది కండర నొప్పికి దారి తీస్తుంది? (ఏఎస్-1)
6. అవాయు శ్వాసక్రియ ప్రయోగంలో వేడిచేసి చల్లార్చిన గ్లూకోజ్‌ను ఎందుకు ఉపయోగిస్తారు. ఊహించి తెల్పండి? (ఏఎస్-2)
7. శ్వాసక్రియ అనేది ఒక విధమైన దహనక్రియ అని ఏ శాస్త్రవేత్త పేర్కొన్నారు? (ఏఎస్-1)
8. శీతాకాలంలో చలికోటు వేసుకున్నప్పుడు వెచ్చగా ఉంటుంది? కారణం? (ఏఎస్-1)
9. మొక్కల్లో ఉండే పత్రాల్లో ముక్కు ఉంటుందని కౌశిక్ చెప్పాడు. మరి పత్రంలో ఉండే ఆ ముక్కు ఏవైన ఉడవచ్చు? దాని గురించి రాయండి? (ఏఎస్-2)
10. ఆస్యకుహరం ఏ జీవిలో అదనపు శ్వాసావయవం? ఎందుకు? (ఏఎస్-1)
11. మాంగ్రూవ్ మొక్కలు దేని ద్వారా శ్వాసిస్తాయి? ఎందుకు? (ఏఎస్-1)

మహబూబ్‌నగర్
ntnews.com ntmbnr.com

అంబురాన్నంటిన.. సంబురం

- కోటి ఆశలతో..కొత్త ఏడాదిలోకి..
- 2018 సంవత్సరానికి హర్షధ్వానాలతో స్వాగతం పలికిన ప్రజలు
- చిన్నారుల ఆట పాటలతో సందడే సందడి
- జనంతో కిటకిటలాడిన మయూరీ నర్సరీ
- కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌కు పలువురి శుభాకాంక్షలు



సందర్శకులతో కిటకిటలాడుతున్న మయూరీ నర్సరీ

మహబూబ్‌నగర్ రూరల్/తెలంగాణచౌరస్తా : జిల్లా కేంద్రంలో సోమవారం నూతన సంవత్సర సంబురాలు అంబరాన్నంటాయి. గత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త ఏడాదికి కోటి ఆశలతో స్వాగతం పలికారు. ఆనందోత్సవాల మధ్య వేడుకలను జరిపారు. ఎనుగొండలోని అనాథశ్రమంలో జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్, ఎస్పీ అనురాధలు చిన్నారుల మధ్య నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరిపారు. ఎస్పీ అనురాధ చిన్నారులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్, వైస్ చైర్మన్ డాక్టర్ శ్యామ్యూల్ పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక గిరిజన వసతి గృహంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలకు జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దిలీప్‌కుమార్ హాజరై కేక్ కట్ చేసి విద్యార్థులకు తినిపించారు. అంతకుముందు విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ సనాతన బాలస్వామి పాల్గొన్నారు. కాగా, కలెక్టర్, ఎస్పీలకు బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విద్యాలయం కేంద్రం రాజయోగిని బీకే.మహాదేవి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాలమూరు విశ్వవిద్యాలయంలో జరిగిన వేడుకల్లో వీసీ రాజారత్నం, రిజిస్ట్రార్ పాండురంగారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కేంద్రం సమీపంలోని మయూరీ నర్సరీ జనంతో కిటకిటలాడింది. చిన్నా, పెద్ద తేడా లేకుండా మయూరీని సందర్శించి ఆనందోత్సవాల మధ్య గడిపారు.



నర్సరీలో యువకుల ఆనందోత్సం



చిన్నారులకు బ్యాగులను పంపిణీ చేస్తున్న ఎస్పీ అనురాధ



నర్సరీలో కిటకిటలాడుతున్న క్యాంటీన్



కేక్ కట్ చేస్తున్న జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దిలీప్‌కుమార్



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న బ్రహ్మకుమారి



కలెక్టర్‌తో గ్రంథాలయ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్, టీఆర్ఎస్వీ నేత

ఘనంగా సకలజనుల
ఆత్మీయ సమ్మేళనం

మహబూబ్‌నగర్ తెలంగాణ చౌరస్తా : జిల్లా సకల జనుల సేవా సమితి ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన సమ్మేళనాన్ని సోమవారం స్థానిక ఆర్అండ్‌బీ అతిథిగృహంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వివిధ శాఖలలో నైపుణ్యంతో ప్రజలకు సేవలందిస్తున్న పలువురిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. సన్మానం పొందినవారిలో చంద్రశేఖర్, డాక్టర్ సత్యభాస్కర్‌రెడ్డి, రాజశేఖర్‌గౌడ్ తదితరులు ఉన్నారు. వారి సేవలను నిర్వాహకులు కొనియాడారు. కార్యక్రమంలో డాక్టర్ చందోజీరావు, డాక్టర్ వెంకటయ్య, డాక్టర్ రాజేందర్‌సింగ్, ప్రిన్సిపాల్ హన్మంతు, గాలి యాదయ్య, నారాయణరెడ్డి, సుదర్శన్‌గౌడ్, రాం దాస్, అశోక్, దత్తురాం, వెంకటయ్య గౌడ్, రాజవర్ధన్‌రెడ్డి, రవికుమార్, అమీద్ పాల్గొన్నారు.



ఉత్తమ సేవలందించిన వారిని సన్మానిస్తున్న దృశ్యం

క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు

- బాస్కెట్‌బాల్ సంఘం జిల్లా అధ్యక్షుడు జాకీర్
- ఖమ్మం తరలిన జిల్లా జట్లు

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్ : క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని బాస్కెట్‌బాల్ సంఘం జిల్లా అధ్యక్షుడు అడ్వకేట్ జాకీర్ అన్నారు. ఖమ్మం పట్టణంలో మంగళవారం నుంచి మూడు రోజుల పాటు జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ బాస్కెట్‌బాల్ టోర్నీలో పాల్గొనే జిల్లా పురుష, మహిళా జట్లు సోమవారం తరలివెళ్లాయి. ఈ సందర్భంగా స్థానిక స్టేడియం మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జట్టు క్రీడాకారులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాస్కెట్‌బాల్‌లో జిల్లాకు ప్రత్యేక స్థానం ఉందని, ఎంతోమంది క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించారని గుర్తు చేశారు. రాష్ట్రస్థాయి టోర్నీలో ప్రతిభకనబర్చి జిల్లా జట్టు విజయానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు తన వంతు సహకారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి మీర్ అర్షద్‌అలీ, డీఎస్ఏ కోచ్ ఖలీల్, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.



జిల్లా బాస్కెట్‌బాల్ బాలబాలకల జట్లు

జట్ల వివరాలు..

సీనియర్ పురుషుల జట్టుకు మహ్మద్‌నయీం, రాంమనోహర్‌రెడ్డి, మహేష్, రాశేద్, మహ్మద్ జకీవుల్లా, సయీద్ అలీ, ఆంజనేయులు, మహ్మద్ యాసర్, పృథ్వీరాజ్, మధుకర్, అరవింద్, మహ్మద్ ఖాజాసల్మాన్ ఎంపికయ్యారు. మహిళా జట్టుకు భావన, కె.జ్యోతి, అర్షిత, స్వర్ణలత, ప్రియాంక, సరివల్లిక, సరస్వతీ, తనుజ, రిషితారెడ్డి, రమ్య, హరిణిరెడ్డి, భువనేశ్వరిలు ఎంపికయ్యారు.

ఇంటర్ జోన్ క్రికెట్ టోర్నీకి
పీయూ జట్టు పయనం

పాలమూరు యూనివర్సిటీ : వైజాగ్ ఆంధ్రా యూనివర్సిటీలో ఈనెల 4 నుంచి జరగనున్న ఇంటర్ జోన్ పురుషుల క్రికెట్ టోర్నీలో పాల్గొనేందుకు పీయూ జట్టు సభ్యులు సోమవారం బయలుదేరి వెళ్లారు. క్రీడాకారులను పీజీ కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కుమారస్వామి అభినందించి స్పోర్ట్స్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు, క్రీడల్లో రాణించాలని సూచించారు. క్రికెట్ టోర్నీలో విజేతగా నిలవాలని ఆకాంక్షించారు. ఇంటర్ జోన్ పురుషుల క్రికెట్ టోర్నీకి మహేష్‌బాబు, సాయికుమార్, రంగస్వామి, రాజేందర్, ఆంజనేయులు, రాకేష్, మోతిలాల్, ప్రభాకర్, యూసూఫ్, రఘు, శ్రీకాంత్, షయీద్, శివరాజ్, శరత్, అరవింద్, మధు ఎంపికయ్యారని పీయూ ఫిజికల్ డైరెక్టర్ బాల్‌రాజ్‌గౌడ్ తెలిపారు.



పీయూ క్రికెట్ జట్టు

2018 అభివృద్ధి సంవత్సరంగా గుర్తింపు పొందాలి



నూతన సంవత్సరం సందర్భంగా నిరంజన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్‌ఎస్ నాయకులు

- అభివృద్ధిలో మరింత ముందుకు సాగాలి
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- నిరంజన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన పార్టీ శ్రేణులు
- కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్న నాయకులు

నెట్‌వర్క్ : 2018 నూతన సంవత్సరం అభివృద్ధిలో మరింత ముందుకు దూసుక పోవాలని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ సంవత్సరం అభివృద్ధి సంవత్సరంగా గుర్తింపు పొందాలని ఆయన అకాక్షించారు.గత ఏడాది అనుభవాలను నెమరు వేసుకుంటూ మరింత ఉత్సాహంతో ముందుకు పోవాలని ఆయన సూచించారు. సోమవారం జనవరి 1, 2018 నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కేంద్రంలోని నిరంజన్ రెడ్డి గృహంలో అభిమానులు. .నాయకుల మధ్య కేక్ కట్ సంబురాలు జరపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కంటే మరింత ఎక్కువగా ప్రజలకు ఈ నూతన సంవత్సరం వనరులను..వసతుల కల్పనలకు ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ప్రతి మనిషి అభివృద్ధిని కోరుకుంటూ ముందుకు సాగాలని, ఉన్న అవకాశాలను ఉపయోగించు కుంటూనే, కొత్త అంశాలపై దృష్టి పెట్టి మార్పు కోసం ప్రయత్నించాల న్నారు. ప్రధానంగా సాగునీటి కల్పనలతోపాటు, ఇతర అన్ని రంగా ల్లోను రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గాలు పూర్తి స్థాయిలో అభివృద్ధి వైపు పయనిస్తున్నాయన్నారు. గడచిన రెండేళ్లుగా సాగునీటి రంగంలో వాటి ఫలితాలను సహితం ప్రజలు అందు కుంటున్నారని చెప్పారు. మున్ముం దు మరిన్ని సాగు నీటి సౌకర్యాలతో నియోజకవర్గంలో వ్యవసాయ సాగుబడులు వినియోగంలోకి రాబోతున్నాయని నిరంజన్‌రెడ్డి అశా భావం వ్యక్తం చేశారు. అవకాశం ఉన్న ప్రతి పల్లెకు..ప్రతి ఎకరాకు నీరుపారించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. అభివృద్ధిలో తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుందన్నారు. రైతులకు నిరంతరాయంగా 24 గంటల కరెంటును సీఎం కేసీఆర్ సాహసోపే తంగా అమలు చేస్తున్నారన్నారు. వ్యవసాయంతోపాటు ఇతర అన్ని రంగాలకు కూడా నిరంతర విద్యుత్‌ను ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. ఇలా తొందరలోనే 3ఏళ్ల కొత్త రాష్ట్రంలో 24 గంటల త్రీ ఫేస్ కరెంట్‌ను ఇస్తారని ఎవరు ఊహించలేదన్నారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం అభివృద్ధి ప్రణాళికలతో ముఖ్యమంత్రి ధైర్యంగా ముందుకు సాగుతున్నారని, ఇందుకు ప్రజలు సహితం సీఎంకు బాసటగా నిలవా లని నిరంజన్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రమేశ్ గౌడ్, జిల్లా గొర్రెల సహకార సంఘం అధ్యక్షుడు కురుమూర్తి యాదవ్, పట్టణ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు గట్టు యాదవ్, మండల టీఆర్‌ఎస్ అధ్యక్షుడు మాణిక్యం, నాయకులు లోకనాథ్ రెడ్డి, బి.వెంకట్రావు, బీచుపల్లి యాదవ్, సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌నాథ్ రెడ్డి, మన్యం యాదవ్, సురేందర్ రెడ్డి, కురుమూర్తి, న్యాయవాదులు చంద్రశేఖర్ రావు, అశోక్ రావు తదితరులు పాల్గొన్నారు.



పూల బొకే అందజేసి నిరంజన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న పోలీస్ సిబ్బంది

టీఆర్ఎస్ గూటికి..

- వైస్‌ఎంపీపీ ఆధ్వర్యంలో పెద్దధన్వాడ కాంగ్రెస్ కార్యకర్తల చేరిక
- అభివృద్ధి చూసే చేరుతున్నాం
- వైస్ ఎంపీపీని సన్మానించిన సర్పంచులు, కార్యకర్తలు

నెట్‌వర్క్ : జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల కేంద్రంలోని శాంతినగర్‌లో సోమవారం టీఆర్‌ఎస్ నాయకులు వైస్‌ఎంపీపీ వడ్డేపల్లి శ్రీనివాసులు సమక్షంలో సోమవారం పెద్దధన్వాడకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు టీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. పెద్దధన్వాడకు చెందిన టీఆర్‌ఎస్ నాయకులు కుమ్మరి నాగన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వెంకట నాయుడు, నాగరాజు నాయుడు, ఓయిలేసు, సూరన్న, రామ నాయుడు తదితరులను వైస్ ఎంపీపీ శ్రీనివాసులు టీఆర్‌ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలను చూసి ఆకర్షితులం అయ్యామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా కేకును కట్ చేసి స్వీ ట్లు పంచారు. ఆయా గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు, అభిమానులు వైస్ ఎంపీపీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సరస్వతీ సుదర్శన్, జగదీశ్వర్ రెడ్డి, అంజనమ్మ, వెంకటేష్ దుబ్బన్న, లక్ష్మీకాంత్‌లు పాల్గొన్నారు.



వైస్ ఎంపీపీ శ్రీనివాసులును ఘనంగా సన్మానిస్తున్న అభిమానులు

మారుమోగిన అయ్యప్ప నామ స్మరణ

మహబూబ్‌నగర్ సాంస్కృతిక విభాగం: జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ కల్యాణ మంటపంలో అయ్యప్ప స్వామి నామ స్మరణాలు మారుమోగాయి. మనోహర శర్మ, చింటు గురుస్వామి ఆధ్వర్యంలో భక్తులు సామూహిక పడిపూజ కార్యక్రమాలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి విశేష పూజ, అష్టాదశ కలశ పూజ, పడిపూజ కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అయ్యప్ప గీతాలతో అలరింపజేశారు. ఈ కార్యక్రమంలో భూషణ్ గురుస్వామి, కోట్ల చంద్రయ్య, వీరేశలింగం, సంజీవ్‌కుమార్, సాయినందన్, శ్రీనివాసులు, పంబరాజు, సంతోష్, నాగేష్, చింతల నారాయణ, శ్రీశైలం, వెంకట్రాములు, గోయల్‌శ్రీను, రఘుస్వామి, ప్రశాంత్, అఖిల్, సీమ నరేందర్, పీఈటీ సతీష్, కౌన్సిలర్ కృష్ణమోహన్, మైనార్టీ సోదరులు మక్సూద్‌హుస్సేన్, జావేద్‌బేగ్, అబ్దుల్ హాజి, సబ, సజ్జు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షలు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్, డీఈవో సోమిరెడ్డి తదితరులకు ఆయా ఉపాధ్యాయ సంఘాల నేతలు సోమవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ రొనాల్డ్‌రోస్ క్యాంపు కార్యాలయంలో జీహెచ్‌ఎం అసోసియేషన్ నేతలు మురళీకృష్ణ, జగదీష్, ఫయాజోద్దీన్, బాలకిష్టప్ప, వెంకటయ్య, అనంతప్పతో పాటు మాజీ ఆర్‌వీఎం పీవో గోవిందరాజులు శుభాకాంక్షలు తెలిపారు.

బీసీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో

బీసీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణుడు ఆధ్వర్యంలో ఆ సంఘం నేతలు సోమవారం జిల్లా కలెక్టర్, డీఈవో సోమిరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలుతెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో విద్యా వ్యవస్థ బలోపేతానికి అన్నివిధాలా సహకరిస్తామని వారు కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాములు, నేతలు రాఘవేందర్,గోపాల్, రమేష్, తదితరులు ఉన్నారు.

- కూరగాయలు, పండ్ల తోటల సాగు..
- పెరుగుతున్న సాగు విస్తీర్ణం
- తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు
- నీరు, పెట్టుబడి ఆదా
- సబ్సిడీ అందిస్తున్న ప్రభుత్వం
- ఆసక్తి చూపుతున్న అన్నదాతలు



మల్చింగ్‌పై.. ఆసక్తి

ఉద్యానవన పంటల సాగులో కలుపు నివారణ సమస్య సవాలుగా మారింది. సాగులో కలుపు నివారణకే రైతులు అధిక ఖర్చును వ్యయం చేస్తున్నారు. పెట్టుబడులు పెరిగి రైతులకు లాభాలను అంతంత మాత్రంగానే సొతం చేసుకుంటున్నారు. దీంతో వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా కలుపు నివారణకు రైతులు మల్చింగ్ పద్ధతిని వినియోగిస్తున్నారు. గత ప్రభుత్వంలో 50శాతం సబ్సిడీ ఇచ్చేది. తెలంగాణ సర్కార్‌లో మల్చింగ్ విధానానికి పూర్తి సబ్సిడీ ఇస్తుండడంతో రైతులు ఆదిశగా మొగ్గుచూపుతున్నారు.

- కొల్లాపూర్, నమస్తే తెలంగాణ



మల్చింగ్ పద్ధతిలో టమోటా సాగు



మామిడితోటలో అంతర్ పంటగా మల్చింగ్ విధానంలో విత్తిన దృశ్యం

కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెద్దకొత్తపల్లి మండలం కల్వకోల్, చెన్నపురావుపల్లి గ్రామాల్లో కూరగాయలు, పండ్ల తోటలను మల్చింగ్ విధానంతో రైతులు సుమారు 20 ఎకరాలకు పైగా విస్తిర్ణంలో ప్రస్తుతం సాగు చేశారు. దీంతో టమోటా, కలంగిరి తోటలను మల్చింగ్ విధానంతో సాగు చేయడంతో ఒకరిని చూసి మరొకరు రైతులు యేటాటా విస్తీర్ణాన్ని పెంచుతున్నారు. కలుపు నివారణను భరించలేక మల్చింగ్ విధానానికి ఆసక్తి చూపుతున్నారు.

మల్చింగ్ సాగు అంటే...

మొక్కల చుట్టూ వేర్ల వద్ద, మట్టి పైన ఏదేని పదార్థంతో కప్పి పెట్టడాన్ని మల్చింగ్ అంటారు. సహజంగా లభించే ఎండు గడ్డి, ఎండు ఆకులు, వరి, రంపపు పొట్టు ద్వారా కొందరు రైతులు మల్చింగ్ విధానాన్ని అవలంభిస్తుంటారు. అలా కాకుండా కృత్రిమంగా తయారు చేసే ప్లాస్టిక్ షీట్, వాడిన న్యూస్ పేపర్ ద్వారా మొక్కల వద్ద మల్చింగ్ చేయొచ్చు. ఈ విధానం వల్ల భూమి లోని తేమను రప్పించడమే కాకుండా కలుపు నివారణతో పాటు నేల కోతకు గురి కాకుండా చూడవచ్చును. మల్చింగ్ చేయడం మూలంగా రసాయన ఎరువులు సస్యరక్షణకు అయ్యే ఖర్చును 25శాతానికి పైగా ఆదా చేయొచ్చును.

మల్చింగ్‌తో లాభాలు..

- మల్చింగ్‌ను ఉపయోగించడం వల్ల మొక్క చుట్టూ భూమిలో ఉండే తేమ ఆవిరి కాకుండా వివిధ కాల పరిమితులు గల పంటలకు 30-40శాతం వరకు నీరు ఆదా అవుతుంది.
- మల్చింగ్ షీట్‌ను వాడడంతో సూర్యరశ్మి నేరుగా మొక్కకు సోకకుండా చేయడం వల్ల కిరణ జన్య సంయోగ క్రియ జరగక సుమారు 85శాతం వరకు కలుపు నివారణ అవుతుంది.
- వర్షం పడకుండా మట్టి కోతను నివారించి భూ సారాన్ని పరిరక్షించుకోవచ్చు.
- మొక్కలకు సూక్ష్మ వాతవరణ పరిస్థితులు కలగడం మూలంగా పంట ఏపుగా పెరిగి మంచి నాణ్యతతో అధిక దిగుబడులు పొందవచ్చును.

పంట కాలాన్ని బట్టి రకాలు

మల్చింగ్‌ను ఉద్యానవన పంట కాలాన్ని బట్టి మల్చింగ్ షీట్ మందంను ఎంపిక చేసుకోవాల్సి వస్తుంది. వేరుశనగ పంటకు ఏడు మైక్రాన్ల మందం మల్చింగ్ షీట్ అన్ని రకాల కూరగాయలు, స్ట్రాబెర్రీ, షుగర్‌బీట్ (3-4) నెలల వ్యవధిలోపు పంటలకు 15-20 మైక్రాన్లు, పూలు, పండ్ల తోటల మొక్కలకు (10-12) నెలల పంట కాలపు వ్యవధి లోపు, 50 మైక్రాన్లు, దీర్ఘకాలపు పంటలకు (12నెలలు పైబడిన పంటలకు) వంద మైక్రాన్ల మల్చింగ్ షీట్‌ను వాడాల్సి ఉంటుంది. అదేవిధంగా పంటల రకాలను బట్టి మల్చింగ్ షీట్ రంగులను ఉపయోగించాల్సి ఉంటుంది. టమోటా పంటలో ఎరుపు, నలుపు, ఆకుపచ్చ, సింగ్లా మిర్చిలో ఎరుపు, క్యాలిఫ్లవర్‌లో నలుపు, క్యాబేజిలో పసుపు రంగు మల్చింగ్ షీట్ వాడాలి. వేసవిలో తెలుపు రంగు, శీతాకాలంలో నలుపు రంగు షీట్ వాడితే మంచిది.



టమోటా తోటకు మల్చింగ్

మల్చింగ్‌ను ఇలా చేయాలి

మొక్కలకు లేదా పంటలకు మల్చింగ్ వేసుకునేటప్పుడు సరైన పద్ధతులను పాటించినప్పుడే మల్చింగ్‌ను ఎక్కువ రోజులు ఉపయోగించుకోవడమే కాకుండా ఆశించిన ఫలితాలు పొందారు.

- మల్చింగ్ కప్పే ముందు మొక్కకు ఇరువైపులా 5-10 సెంటి మీటర్ల లోతులో నాగలితో సాలు చేయాలి.
- కావాల్సిన సైజ్‌లో మల్చింగ్ షీట్‌ను కత్తిరించుకోవాలి. దీనిని ప్రతి వరుస మీద బిగుతుగా ఉండేటట్లు కప్పాలి.
- కప్పిన షీటును మొక్కకు ఇరువైపులా ఉన్న నాగలి సాలులోకి పోయేలా చూసి మట్టితో అంచులు కప్పి వేయాలి.
- మల్చింగ్ షీట్‌ను వేసేటప్పుడు బలవంతంగా లాగరాదు.
- షీట్‌ను ఉదయం లేదా సాయంత్రం వేళల్లో వేయాలి.
- గాలి వేగం ఎక్కువగా ఉన్నప్పుడు మల్చింగ్ వేయరాదు.
- కూరగాయల పంటల్లో మల్చింగ్ షీట్‌ను పంట ఎత్తే ముందు కానీ మొక్కలు మొలిచిన తర్వాత కానీ వేసుకోవాలి.
- పంట విత్తే ముందు షీట్‌ను వేయాలనుకుంటే మొక్కలు వరుసలు మధ్య గల దూరాన్ని బట్టి ముందే షీట్ మీద రంధ్రాలు చేసుకోవాలి.
- ఇలాంటి షీట్‌ను ప్రతి సాలు మీద పరిచి గాలికి కొట్టుకుపోకుండా చివరన మట్టిని పోయాలి. తర్వాత రంధ్రంలో చిన్న చిన్న కట్టె పుల్లలతో ఒక్కో రంధ్రంలో 2-3 విత్తనాలు వేసి మట్టిని కప్పి పెట్టాలి.
- ఒకవేల మొక్క మొలిచిన తర్వాత మల్చింగ్ షీట్‌ను వేయాలనుకుంటే మొక్క చుట్టూ పర్చేందుకు అనుకూలంగా షీట్‌ను తగిన సైజ్‌లో కత్తిరించుకొని కప్పుకోవాలి.
- పండ్ల తోటలకు మల్చింగ్ వేసుకోవాలంటే పాదుకు తగినంతా కత్తిరించుకోవాలి. తర్వాత రంధ్రం చేస్తూ బయటికి చీలిక వేయాలి. ఆ తర్వాత ఆ చీలిక గుండా షీట్‌ను కాండం మధ్య లో వచ్చేటట్లుగా తొడిగి మట్టితో కప్పాలి. తర్వా త షీటు మధ్యలో 3-4 అర్ధ చంద్రాకరపు రంధ్రాలు చేయాలి. దీని మూలంగా నీరు భూమిలోకి ఇంకుతుంది. ఇలా మల్చింగ్ చేసేటప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి.

నీటి ఆదా.. కలుపు నివారణ..



ఉద్యాన పండ్ల తోటల సాగులో రైతులు మల్చింగ్ విధానాన్ని పాటించడం వల్ల నీటి ఆదాతో పాటు కలుపును నివారించుకోవచ్చు. అలాగే పెట్టుబడులు తక్కువతో అధిక దిగుబడులు పొందే అవకాశాలు ఉన్నాయి.

– వహీద్, ఉద్యానవన శాఖాధికారి



బెండ పంటలో తెగులు సోకిన దృశ్యం

బెండలో సస్యరక్షణ చర్యలు

బెండ పంటలో రసం పీల్చే పురుగుల నివారణ

బిజినేపల్లి : బెండ పంటలో రైతులు సస్యరక్షణ చర్యలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని పాలెం కేవీకేలోని హార్టికల్చర్ శాస్త్రవేత్త తులసీరాం సూచిస్తున్నారు. ప్రస్తుతం బెండ పంటలో రసం పీల్చే పురుగుల ఉధృతి ఎక్కువగా ఉందని గమనించడం జరిగింది. ప్రస్తుతం బెండ కూరగాయల పంటల్లో ఈ మాసాల్లో రసం పీల్చే పురుగులైన తెల్లదోమ, పెనుబంక పురుగులు ఆకు అడు గు భాగానికి గుంపుగా చేరి రసాన్ని పీల్చుడం జరుగుతుందని, దాని ద్వారా ఆకులు వంకరగా లేదా ముడతగా మారే అవకాశం ఉంది. ఈ పురుగు మొదటి దశ లో గమనించి రైతులు డైమి థోయేటిట్ 1.5 లీటరు నీటికి లేదా ఇమిడా క్లోరిపైడ్ 3 మిల్లి లీటర్లు లీటర్లు నీటికి కలిపి పిచుకారి చేసుకోవాలి. ముఖ్యంగా బెండ పంటలో ఫల్లాకు తెగులు రాకుండా నివారించాలి. ఈ తెగులు తెల్లదోమ ద్వారా వ్యాప్తి చెం దుతుంది. తెల్లదోమను గమనించడానికి పసుపురంగు ప్లేట్లను అమర్చుకోవాలి. పల్లాకు తెగులు ఆశించిన ప్పుడు ఈ తెగులు వచ్చినప్పుడు మొక్కలను తీసివేయాలని సూచిస్తున్నా రు. ఇలా బెండ పంటలో అనేక రకాలైన పురుగుల నివారణ కోసం స్థానిక వ్యవ సాయాధికారులను కాని, శాస్త్రవేత్తలను సంప్రదించి నివారణ చర్యలు పాటించా లి. అప్పుడే పంటల్లో అధిక దిగుబడులు పాటించవచ్చని ఆయన వివరించారు.








సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ సీఎంలు మహమూద్ అలీ, కడియం శ్రీహరి, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

సీఎంకు శుభాకాంక్షల వెల్లువ

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రగతి భవన్‌లో సోమవారం పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావును కలిశారు. పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.




మంత్రులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి ..



సీఎంను కలిసిన మంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, ఖనిజ వనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ శేరి సుభాష్‌రెడ్డి, మిషన్ భగీరథ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి తదితరులు



మంత్రి లక్ష్మారెడ్డి



ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి



చీఫ్ సెక్రెటరీ ఎస్పీ సింగ్



ప్రగతి భవన్‌లో అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్







సీఎం కేసీఆర్‌కు.. శుభాకాంక్షలు

జడ్చర్ల, మహబూబ్‌నగర్, దేవరకద్ర నమస్తే తెలంగాణ : వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సీ.లక్ష్మారెడ్డి సీఎం కేసీఆర్‌ను సోమవారం ఉదయం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ సీఎంలు మహ్మద్ ఆలీ, కడియం శ్రీహరి సమక్షంలో పుష్పగుచ్ఛం అందజేశారు. నూతన ఒరవడితో ముందుకు సాగాలని మంత్రి లక్ష్మారెడ్డికి సీఎం సూచించారు. అదేవిధంగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సీఎం కేసీఆర్‌కు పూలబోకేను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



కేక్‌కట్ చేస్తున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్, హాజరైన అధికారులు

కోటి ఆశలతో.. కొత్త ఏడాదిలోకి

- కేక్‌కట్ చేసి నూతన ఏడాదికి స్వాగతం పలికిన కలెక్టర్ రొనాల్డ్‌రోస్
- శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, అధికారులు

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : పట్టణ కేంద్రంలోని నూతన సంవత్సర సంబురాలు ఘనంగా జరిగాయి. కలెక్టర్ చాంబర్‌లో నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ అధికారుల సమక్షంలో కేక్‌కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ప్రతిక్షణం తపించే అధికార యాంత్రాగం నూతన ఏడాదిలో మరింత ఉత్తేజంలో ప్రజలకు ప్రభుత్వ ఫలాలు అందించేందుకు శాయశక్తులా కృషి చేయాలన్నారు. ప్రభు త్వం అమలు చేస్తున్న పలు పథకాలను చిట్టచివరి లబ్ధిదారుల వరకు అందేలా అవసరమైన ప్రణాళికలు రూపొందించుకుంటూ అందరి అభివృద్ధికి కృషి చేస్తు ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు.

నూతన సంతవ్సరం వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు బోకేలు అందజేస్తు శుభాకాంక్షలు తెలియజేశారు.

కుటుంబ సభ్యులతో..

నిత్యం ప్రజా సంక్షేమం కోసం పరితపిస్తున్న కలెక్టర్ సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కుటుంబ సభ్యులతో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో కలెక్టర్ భార్య విశాలాచి, ఇద్దరూ కూతుర్లు ఉన్నారు.



శుభాకాంక్షలు తెలుపుతున్న డీఆర్‌వో వెంకటేశ్వర్లు, ఆర్డీవో లక్ష్మీనారాయణ



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఐసీడీఎస్ అధికారులు



కేక్‌కట్ చేస్తున్నకలెక్టర్

ఎంపీ ఇంట్లో నూతన సంవత్సర వేడుకలు

మహబూబ్‌నగర్ రూరల్ : పాలమూరు ఎంపీ ఏపీ జితేందర్‌రెడ్డి స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాతృమూర్తికి పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం కేక్ కట్‌చేసి ఎంపీకి తల్లి తినిపించింది. కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాల మధ్య వేడుకలను ఎంపీ జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు నూతన సంవత్సరంలో ఆయుఃరారోగ్యాలతో సుఖంగా జీవించాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములై మరింత సహకారం అందించాలని కోరారు. అభివృద్ధి దిశగా పాలమూరును ముందుకు తీసుకెళ్లామన్నారు. కొత్త సంవత్సరంలో నూతన ఉత్సాహంతో మరింత అభివృద్ధి సాధించేందుకు నిరంతరం శ్రమిస్తామన్నారు.



కేక్ కట్‌చేస్తున్న ఎంపీ జితేందర్‌రెడ్డి

మన్యంకొండ కిటకిట

- మార్మోగిన గోవింద నామస్మరణ
- పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు

దేవరకద్ర, నమస్తే తెలంగాణ : పేదల తిరుపతిగా పేరుగాంచిన మన్యంకొండ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా నలుమూలల నుంచి భక్తులు స్వామి వారి చెంతకు చేరుకొని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గోవింద నామస్మరణ మార్మోగింది. సోమవారం తెల్లవారుజామునుంచే స్వామి దర్శనానికి భక్తులు బారులు తీరారు. కొందరు కోనేరు పుణ్యస్నానాలు ఆచరించి మొక్కు లు చెల్లించుకున్నారు. క్యూలైన్లో గంటలకొద్ది వేచియున్నారు. కొందరు స్వామికి దాసంగాలను సమర్పించారు. కొంత మంది భక్తులు స్వామివారికి తమ తలనిలాలలు సమర్పించారు.



బారులు తీరిన భక్తులు



క్యూలైన్లో నిల్చున్న భక్తులు



కోనేరులో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో..

ఇద్దరి మృతి

- వేడుకలు ముగించుకుని వస్తుండగా వైద్యుడి మృతి
- శ్రీశైలం వెళుతూ మరొకరు


మృతి చెందిన మహేష్‌రెడ్డి


మృతి చెందిన విజయలక్ష్మి

భూత్పూర్: మండల కేంద్రం సమీపంలో జాతీయ రహదారిపై సోమవారం ఉదయం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు వ్యక్తులు అక్కడిక్కడే మృతి చెందారు. ఇందుకు సంబంధించి ఎస్‌ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ఈవిధంగా ఉన్నాయి. మండల కేంద్రంలోని శ్రీమునిరంగస్వామి దేవాలయ సమీపంలో మహబూబ్‌నగర్ నుంచి కర్నూల్ వైపుకు వెళ్తున్న కారు ప్రమాదవశాత్తు యూ టర్న్ వద్ద బోల్తాపడింది. ఈ ఘటనలో కొత్తకాపు మహేష్‌రెడ్డి(29) మృతి చెందాడు. మృతుడు ఆదివారం నూతన సంవత్సర వేడుకల్ని జడ్చర్లలో జరుపుకొని మహబూబ్‌నగర్‌కు వెళ్తుండగా రోడ్డును మర్చిపోయి భూత్పూర్‌లో వంతెన పైనుండి వెళ్లి మునిరంగస్వామి దేవాలయం దాటిన తరువాత యూ టర్న్ వద్ద అకస్మాత్తుగా మళ్లడంతో కారు అదుపు తప్పి బోల్తా పడింది. ఇందులో మృతునితో పాటు అతని ముగ్గురు స్నేహితులు మామిడి ప్రేమ్‌కుమార్, మర్రి రాకేష్, విష్ణువర్ధన్‌లు ఉన్నారు. విష్ణువర్ధన్‌కు తప్ప మిగిలిన ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని ఎల్‌అండ్‌టీ అంబులెన్స్‌లో జిల్లా దవాఖానకు తరలించారు. మృతుడు ఖిల్లాఘణపురం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాంట్రాక్ట్ వైద్యుడిగా విధులను నిర్వహిస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

మండలంలోని శేరిపల్లి(బీ) గ్రామ సమీపంలో సోమవారం ఉదయం మంత్రాలయం వెళ్తున బొలెరో వాహనం బోల్తా పడింది. ఇందుకు సంబంధించి ఎస్‌ఐ కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. సిద్దిపేట నుంచి బొలెరో వాహనం మంత్రాలయం వెళ్తుండగా డ్రైవర్ నిద్రలో ఉండగా ప్రమాదవశాత్తు వాహనం బోల్తాపడింది. ఇందులో పబ్బ విజయలక్ష్మీ(29) అక్కడికక్కడే మృతి చెందింది. బంధువులతో కలిసి వెళ్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. మిగతావారికి ఎలాంటి గాయాలు కాలేదు. ఈమెకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నట్లు ఎస్‌ఐ తెలిపారు. ఇందుకు సంబందించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు. ఈ ప్రమాదం జరిగిన చోట ట్రాఫిక్ స్తంభించి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పోలీసులు, ఎల్ అండ్ టీ ఇబ్బంది వాహనాలు సరి చేశారు.


జాతీయ రహదారిపై స్తంభించిన వాహనాలు

ప్లెక్సీలు తొలగించారంటూ ఫిర్యాదు


ఏఎస్‌ఐకి ఫిర్యాదు అందజేస్తున్న నాయకులు

దేవరకద్ర, నమస్తే తెలంగాణ: మండలంలోని డోకూర్ గ్రామంలో నూతన సంవతసర శుభాకాంక్షలు తెలియజేస్తూ పీసీసీ సంయుక్త కార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ ఏర్పాటు చేసిన ప్లెక్సీలను తొలగించారని సోమవారం దేవరకద్ర పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుర్వ రాందాస్ ఏఎస్‌ఐ అంజయ్యకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ఇన్‌చార్జి డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి అనుచరులు కావాలని ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని, వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ తెలిపారు.

మాజీ ఎంపీటీసీ మృతి

గట్టు : మాజీ ఎంపీటీసీ మాచర్లకు చెందిన బండల నాగప్ప (58) గుండెపోటుతో సోమవారం ఉదయం మరణించారు. ఈయనకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. నాగన్న 2006 నుంచి 2011వరకు ఆయన మాచర్ల ఎంపీటీసీగా ఉన్నారు.

వ్యక్తులపై కత్తులతో దాడి

- ఇరు వర్గాలపై కేసు నమోదు
- హైదరాబాదులో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

మహబూబ్‌నగర్ క్రైం: జిల్లా కేంద్రంలో నూతన సంవత్సర వేడుకల్లో ఒక వ్యక్తి ముగ్గురు వ్యక్తులపై కత్తులతో దాడి చేసిన సంఘటన కొత్త సంవత్సరం వేడుకల్లో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి రూరల్ ఎస్‌ఐ ఖాజఖాన్ తెలిపిన వివరాల ప్రకారం.. తిమ్మసానిపల్లిలో గణేష్‌తో పాటు మరికొంత మంది యువకులు నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్నారు. ఈ క్రమంలో దొడ్డలోనిపల్లికి చెందిన గొల్ల ప్రవీణ్, గొల్ల రవిలతో పాటు, యాదగిరి తమ్మునిపై తిమ్మసానిపల్లి వారు దాడిచేశారు. ఎందుకు దాడిచేశారని యాదగిరి అడుగుతుండగా గణేష్ మామ వర్ధరవి తన వద్ద ఉన్న కత్తి తీసుకుని పవన్‌కుమార్, కేశవప్రసాద్‌లపై దాడి చేయగా వారికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని జనరల్ దవాఖానాకు తరలించారు. ఈ ఘటనలో కేశవ్‌ప్రసాద్, పవన్‌కుమార్‌ల పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ తరలించారు. ఈ మేరకు వెంకన్న భార్య విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వర్ధరవిపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

మంత్రి కలిసిన నాయకులు

మిడ్జిల్: వైద్య ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డిని సోమవారం హైదరాబాద్‌లో ఆయన నివాసం వద్ద టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గిరినాయక్, వైస్ ఎంపీపీ సుదర్శన్, రైతు కమిటీ మండల కన్వీనర్ శ్యాంసుందర్‌రెడ్డి, మండల నాయకులు సుధాబాల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.


మంత్రి లక్ష్మారెడ్డికి పుష్పగుచ్చం అందజేస్తున్న నాయకులు


ఆలయంలో ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి

అయ్యప్ప మాలధారణ ఎంతో విశిష్టమైంది

గండీడ్: అయ్యప్ప మాలధారణ ఎంతో విశిష్టమని స్థానిక ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం మహ్మదాబాద్ గ్రామ పరిధిలోని అయ్యప్ప కొండ పై గల అయ్యపస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాలధారణతో ఆధ్యాత్మిక చింతన పెంపొందడంతో పాటు చెడు వ్యసనాలు దూరమవుతాయని అన్నారు. నిత్యం యాంత్రిక జీవనం గడుపుతున్న ఈ రోజుల్లో ఇలాంటి మాలధారన కార్యక్రమాలు చేపట్టడంతో ఆధ్యాత్మిక చింతనకు అద్దం పడుతుందని అన్నారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : స్నేహితులు, బంధువులను కలుసుకుంటారు. కొత్త స్నేహాలు పరిచయాలు ఏర్పడతాయి. ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. ఆధ్యాత్మిక క్షేత్ర సందర్శన కానీ, ప్రయాణం కానీ చేస్తారు. విదేశీ ప్రయాణంకు సంబంధించిన ఒక ముఖ్య సమాచారం తెలుస్తుంది. పనులు పూర్తిచేయగలుగుతారు. చర్చలు సఫలం అవుతాయి.

వృషభం : వాయిదా పడుతున్న పనులు పూర్తి చేయటానికి అనుకూల సమయం. పై అధికారులను కలవటానికి అలాగే ముఖ్యమైన ఒప్పందాలకు కూడా అనుకూలించే దినం. అనుకోని బహుమతులు కానీ, ప్రశంసలు కాని పొందుతారు. మిత్రులు, బంధువుల సహాయం అందుకుంటారు. అనుకోని వ్యక్తులను కలుసుకుంటారు.

మిథునం : రోజువారీ పనులనుంచి విశ్రాంతి కోరుకుంటారు. ఆధ్యాత్మిక విషయాలపై ఆసక్తి ఎక్కువగా చూపుతారు. గురువులను లేదా ఆధ్యాత్మిక వేత్తలను కలుస్తారు. ప్రయాణంలో అడ్డంకుల కారణంగా విసుగుకు లోనవుతారు. ఇంట్లోకి కొత్తవస్తువులు కొనటం కానీ, సర్దటం కానీ చేస్తారు. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పరిక్షలు రాస్తున్నవారు విజయం సాధిస్తారు.

కర్కాటకం : మానసికంగా కొంత ఆందోళనతో ఉంటారు. ఒక సంఘటన కారణంగా మీ మనసు చెదురుతుంది. ఆర్థిక నష్టం, కోపం, అనారోగ్యం, కలహాలు, ఆందోళన మొదలెన భయం ఈ రోజు సూచించబడ్డాయి. మీ ఆవేశాన్ని, కోపాన్ని అదుపులో ఉంచుకోవటం మంచిది. శివున్ని పూజించండి.

సింహం : ఇతరులతో సంబంధ, బాంధవ్యాలు పెంచుకోవటానికి, ఒప్పందాలను, అంగీకారాలను కుదుర్చుకోవటానికి అనుకూల దినం. మీ జీవిత భాగస్వామితో కలిసి ప్రయాణం చేస్తారు. మీ ప్రేమను, ఆప్యాయతను వ్యక్తం చేయటానికి అనువైన దినం. పిల్లల ఆరోగ్యం, విద్యా విషయంగా కొంత ఆందోళన చెందుతారు.

కన్య : వివాదాలు ముఖ్యంగా భూమి సం బంధ వివాదాలు పరిష్కరించుకోవటానికి అనుకూల దినం. మీ మాట నెగ్గుతుంది. అనుకూల ఫలితం పొందుతారు. ఆర్థిక లాభాలుంటాయి. జీవిత భాగస్వామి అనారోగ్యం కొంత ఆందోళనకు కారణమవుతుంది. గృహ, వాహన సంబంధ కొనుగోళ్లు చేస్తారు. వాయిదా పనులు పూర్తవుతాయి.

తుల : మీ పిల్లలతో ఆనందంగా గడుపుతారు. వారికి సంబంధించిన పనులు పూర్తి చేయగలుగుతారు. అలాగే మీ ప్రేమను మీరు ప్రేమించిన వ్యక్తికి చెప్పటానికి అనుకూల దినం. మానసికంగా ఉత్సాహంగా ఉన్నప్పటికీ, తెలియని చిన్న ఆందోళన మనసులో ఉంటుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం.

వృశ్చికం : ఈ రోజు ఇంట్లో ప్రశాంతంగా ఉండటానికి ఇష్టపడతారు. సెలవైనప్పటికీబయటకెళ్లటంకంటే ఇంట్లో కుటుంబ సభ్యులతో గడపాలని కోరుకుంటారు. గృహసంబంధ వ్యవహారాలకు అనుకూల దినం. ఆర్థికంగా అనుకూలంగా ఉంటుంది. బంధువులను కలుసుకుంటారు. రావలసిన డబ్బు చేతికందుతుంది.

ధనుస్సు : చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు. షాపింగ్ చేయటం కాని, మిత్రులను కలవటం కానీ చేస్తారు అలాగే వాహన కొనుగోలు కానీ, రిపేర్ చేయించటం కానీ చేస్తారు. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవటం మంచిది. అత్యుత్సాహం కారణంగా అనుకోని గొడవల్లో ఇరుక్కునే అవకాశముంటుంది.

మకరం : ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పాతబాకీలువసూలయినప్పటికీ, అందుకు తగిన ఖర్చుపైన పడటంతో వచ్చిన డబ్బు వచ్చినట్టే పోతుంది. పెట్టుబడులకు, వ్యాపార లావాదేవీలకు అనువైన రోజు కాదు. ఇంటికి ఏదైనా వస్తువు కొనుగోలు చేస్తారు. బంధువుల కారణంగా డబ్బు ఖర్చయ్యే అవకాశముంటుంది.

కుంభం : రుచికరమైన ఆహారం లభిస్తుంది. మిత్రులు, బంధువులతో కలిసి ఏదైనా శుభకార్యంలో పాల్గొంటారు. అనుకున్న పనులు ఎటువంటి ఆటంకం లేకుండా పూర్తి చేయగలుగుతారు. ఆర్థికంగా అనుకూలిస్తుంది. అనుకోని ధనలాభం కలుగుతుంది. కుటుంబ సభ్యుల సహాయసహకారాలు అందుకుంటారు.

మీనం : కొంత బద్ధకంగా గడుపుతారు. ఏ పని చేయటానికి ముందుకురారు. కుటుంబ సభ్యుల కోపానికి గురవుతారు. ప్రయాణంలో జాగ్రత్త అవసరం. మిత్రులతో కానీ, దగ్గరి బంధువులతో కాని వివాదం జరగటం లేదా వారు మిమ్మల్ని అపార్థం చేసుకోవటం జరగవచ్చు. భూ సంబంధ వ్యవహారాలకు అనుకూల దినం కాదు.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి